విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

శనివారం 05 జూలై 2025 8 పేజీలు

నాటుసారాపై నవోదయం

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ: ప్రజల్లో అవగాహన కలిగించి రాష్ట్రంలో నాటు సారాను నిర్మూలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నవోదయం కార్యక్రమాన్ని ప్రారంభించిందని ఈ కార్యక్రమం ద్వారా ప్రత్యేక సదస్సులు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించి సమష్టి కృషితో నాటుసారా రహిత జిల్లాగా తీర్చిదిద్దుదామని జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఇగ్నైట్ సెల్‌ను కలెక్టర్ సందర్శించారు. నవోదయం 2.0 ద్వారా చేపడుతున్న జన జాగృతి కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి దశ నవోదయం సత్ఫలితాలు ఇచ్చిందని, ఇదే స్ఫూర్తితో నవోదయం 2.0ను ప్రారంభించారని..

మిగతా 2 లో

నేడు విద్యుత్ చార్జీల పెంపుపై ధర్నా

విశాలాంధ్ర-విజయవాడ: రాష్ట్ర ప్రభుత్వం సర్దుబాటు చార్జీల పేరుతో పెంచిన విద్యుత్ భారాన్ని తగ్గించాలని, స్మార్ట్ మీటర్లు తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ జూలై 5వ తేదీన నగరంలోని ధర్నాచౌక్ వద్ద పెద్దెత్తున ధర్నా చేపడుతున్నట్లు సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు శుక్రవారం ఓ ప్రకటనలో ప్రకటించారు. ఈ కార్యక్రానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ పాల్గొంటారని తెలిపారు. సామాన్య ప్రజలపై దాదాపుగా రూ.1500కోట్లు విద్యుత్ భారాన్ని మోపుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అదానితో జరిపిన విద్యుత్ ఒప్పందాలని రద్దు చేసుకుని స్మార్ట్ మీటర్ల ఏర్పాటును విరమించుకోవాలని లేదంటే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని పేర్కొన్నారు. అధికారం కోసం అమలుకు సాధ్యంకాని హామీలను ప్రజలకు ఇచ్చి వివిధ పన్నుల పేరుతో ప్రజలపై భారం మోపితే సహించబోమని, ప్రజల పక్షంగా సీపీఐ పోరాటాలు చేస్తోందని హెచ్చరించారు.

పల్నాడు జిల్లా సీపీఐ మహాసభలను

జయప్రదం చేయాలి

- రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు
- స్మార్ట్ మీటర్ల వ్యతిరేక ఉద్యమంలో పాల్గొనాలని పిలుపు

విశాలాంధ్ర - వినుకొండ : వందేళ్ల భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర ఘనమైనదని పోరాటాల పురిటి గడ్డ వినుకొండలో జరుగుతున్న సీపీఐ పల్నాడు జిల్లా 2వ మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం పల్నాడు జిల్లా వినుకొండ పట్టణం లోని శివయ్య భవన్లో జరిగిన జిల్లా మహాసభకు మాజీ వైస్ చైర్మన్ సంద్రపాటి సైదా అధ్యక్షత వహించగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ కూటమి ప్రభుత్వాలు అధికారంలో ఉన్నాయని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయుటలో విఫలమవుతున్నాయని ఆయన అన్నారు. గత జగన్ పాలనలో ఆదానీతో కుదుర్చుకున్న సోలార్ ఎనర్జీ ఒప్పందాలను ఆనాడు టీడీపీ వ్యతిరేకించిందని ఈనాడు అధికారంలోకి వచ్చి అదే సోలార్ ఎనర్జీ ఒప్పందాలను అమలులోకి చేస్తూ ఆదాని స్మార్ట్ మీటర్లు ఒప్పందాలను కూడా ఈనాటి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడానికి పూనుకున్నారని ఆయన విమర్శించారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అదానీతో కుదుర్చుకున్న స్మార్ట్ మీటర్ల ఒప్పందాలను ఆనాడు తెలుగుదేశం నేతలు చంద్రబాబు, లోకేష్ తదితరులు అసెంబ్లీలో శాసనమండలిలో సైతం నిరసన వ్యక్తం చేశారని ఈనాడు అదే ఒప్పందాలను ఎలా అమలు చేస్తున్నారని దీనిలో ఎంత అవినీతి తాండవం చేస్తున్నదని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలపై ఇప్పటికే దాదాపు 16 వేల కోట్ల రూపాయల కరెంటు భారాలను మోపి మరలా ఈ స్మార్ట్ మీటర్లు బిగించినందున ఒక్కొక్క ఇంటికి మరల 300 స్మార్ట్ మీటర్ ఖరీదు ప్రజల వద్ద వేలాది రూపాయలు వసూలు చేయడానికి సిద్ధపడుతున్నారని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా ఐదో తేదీన జరిగే స్మార్ట్ మీటర్ల వ్యతిరేక ఉద్యమంలో ప్రజలందరూ పాల్గొని అదాని స్మార్ట్ మీటర్లను మీ ఇంటికి బిగిస్తే దానిని పగల కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ మాట్లాడుతూ పల్నాడు

మిగతా 2 లో

సీపీఐ బలోపేతానికి కృషి చేయాలి

నియోజకవర్గ మహాసభలో ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్

విశాలాంధ్ర-జగ్గయ్యపేట: ప్రజల సమస్యలపై పోరాడుతూ వారి అభివృద్ధికి నిరంతరం పోరాటాలు చేస్తున్న సీపీఐని బలోపేతం చేసేందుకు కార్యకర్తలంతా సహకరించాలని ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ సూచించారు. జగ్గయ్యపేట నియోజకవర్గం ద్వితీయ మహాసభ స్థానిక డిపో సెంటర్లో ఉన్న బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సంద ర్భంగా పార్టీ జెండాను సీపీఐ సీనియర్ నాయకులు పొన్నం నరసింహారావు ఆవిష్కరించారు. సభా కార్యక్రమం ప్రారంభంలో ఇటీవల దివంగతులైన కామ్రేడ్లకు సంతాపాన్ని ప్రకటించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ జగ్గయ్యపేట ప్రాంతానికి ఎంతో ఘన చరిత్ర ఉందని, ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో జగ్గయ్యపేట నియోజకవర్గం మొట్ట మొదటి శాసనసభ్యులుగా కామ్రేడ్ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ఐదుసార్లు ప్రాతినిధ్యం వహించటం సీపీఐకి గర్వకారణం అన్నారు. 45 సంవత్సరాల తర్వాత జగ్గయ్యపేటలో ఆగస్టు ఒకటి రెండు తేదీలలో ఎన్టీఆర్ జిల్లా మహాసభలు నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పార్టీ అనేక ఉద్యమాలు చేపట్టి ప్రభుత్వాల మెడలు వంచి ప్రజా అభివృద్ధి కోసం పాటుపడిన ఏకైక పార్టీ సీపీఐ అన్నారు. ఎన్నో ఉద్యమాల ఫలితంగా సాధించుకున్న భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును కూడా రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేశారని, సంక్షేమ బోర్డు నిధులను పక్కదారి పట్టించి ఇదేమిటని ప్రశ్నిస్తే కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. రాష్ట్రంలో ఎన్నో వనరులు ఉన్నప్పటికీ వాటిని వినియోగించుకోవడంలో ప్రభుత్వాలు విఫలం అయ్యాయని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దుర్మార్గపు ఆలోచన వల్లనే దేశంలోని ప్రజలందరూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు గతంలో వైసిపి ప్రభుత్వం ప్రజలను ఇబ్బందులకు గురి చేసిందని ప్రజలకు ఎన్నో పథకాలు అమలు చేస్తానని చెప్పి గద్దెనెక్కిన చంద్రబాబు ప్రభుత్వం కూడా కేవలం అమరావతిపై

మిగతా 2 లో

నేటి ధర్నాను

జయప్రదం చేయండి: మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : స్మార్ట్ మీటర్లు అమర్చడాన్ని నిలుపుదల చేయాలని, విద్యుత్ చార్జీలు, సర్‌చార్జీలు పెంపుపై ఈ నెల 5న విద్యుత్ శాఖ కార్యాలయాల ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి పిలుపునిచ్చారు. గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రజలపై విద్యుత్ భారాలను మోపటానికి తన ప్రియమిత్రుడు అదానీకి సోలార్ విద్యుత్ ఒప్పందం చేయటాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన

మిగతా 2 లో

అల్లూరి, పింగళి చిరస్మరణీయులు

కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : నగరంలోని కలెక్టరేట్ వీసీ హాల్ నందు స్వతంత్ర్య సమరయోధులు అల్లూరి సీతారామరాజు 128 జయంతి, జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య వర్ధంతిని పురస్కరించుకుని వారి చిత్ర పటాలకు జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అల్లూరి భారత

మిగతా 2 లో

విశాలాంధ్ర

మొదటి పేజీ తరువాయి

అల్లూరి, పింగళి చిరస్మరణీయులు

స్వతంత్ర్య చరిత్రలో ఒక మహోజ్వల శక్తి అని, వారు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రత్యేక అధ్యాయమన్నారు. మన్యం వాసుల కష్టాలను కడతేర్చడానికి బ్రిటీష్ వారి దోపిడిని ఎదుర్కొనడానికి గిరిజనులకు అండగా నిలిచి పోరాటం చేసి ప్రాణత్యాగం చేసిన మహాయోధుడు, విప్లవకారుడు అల్లూరి సీతారామరాజు అని కీర్తించారు. భారతదేశ జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య కృష్ణాజిల్లా భట్లపెనుమర్రు వాసి కావడం జిల్లాకే గర్వకారణం అన్నారు. ఆయన మహాత్మాగాంధీతో కలిసి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న మహనీయుడని, వందేమాతరం, హోంరూల్ ఉద్యమం, ఆంధ్రోద్యమం లాంటి ముఖ్యమైన ఉద్యమాల్లో ప్రధాన పాత్రదారునిగా ఉన్నారన్నారు. ఆయన బందరులోని జాతీయ కళాశాలలో అధ్యాపకులుగా పని చేశారని, నిరాడంబరమైన, నిస్వార్థమైన జీవితం గడిపారని జాతీయ పతాకం ఎగిరే వరకు స్మరించుకోదగిన ధన్యజీవి అని కలెక్టర్ కొనియాడారు. నేడు మనం స్వేచ్ఛ వాయువులు పీలుస్తున్నామంటే అందుకు ఇరువురు మహనీయుల త్యాగ ఫలితమేనని, వారి జయంతి, వర్థంతుల సందర్భంగా వారి జీవిత విశేషాలను తెలుసుకొని స్మరించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని కలెక్టర్ డీకే. బాలాజీ అన్నారు. ఈ కార్యక్రమంలో కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, డిటిడబ్ల్యు ఫణి ధూర్జటి, కలెక్టరేట్ ఏఓ రాధిక, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా సీపీఐ మహాసభలను జయప్రదం చేయాలి

రెండవ జిల్లా మహాసభలను వినుకొండ పట్టణంలో ఘనంగా నిర్వహించాలని నిర్ణయించడమైనదని ఈ మహాసభలను విజయవంతం చేయడానికి ఏడు నియోజకవర్గాల కార్యదర్శులు ఆయా నియోజకవర్గాల కమిటీ సభ్యులు కృషి చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలప్పుడు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలని, పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేసారు. అర్హులైన వారికి వృద్ధాప్య వితంతు వికలాంగుల ఒంటరి మహిళల పెన్షన్లను వెంటనే విడుదల చేయాలని పేద కుటుంబాలు అర్హులైన వారికి రేషన్ కార్డులను వెంటనే మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ హుస్సేన్, కాసా రాంబాబు, సండ్రపాటి సైదా, నియోజకవర్గ కార్యదర్శులు బూదాల శ్రీనివాసరావు, మేకపోతు శ్రీనివాస్ రెడ్డి, మందపాటి రమణారెడ్డి, మునుగోటి శ్రీనివాసరావు, తాళ్లూరి బాబూరావు, చక్రవరం సత్యనారాయణరాజు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఉలవలపూడి రాము, మహిళా సంఘం నేత చెరుకుపల్లి నిర్మల, ఏఐవైఎఫ్ నాయకులు షేక్ సుభాని, మహంకాళి సుబ్బారావు, సిపిఐ నాయకులు పఠాన్ లాల్ ఖాన్, యార్లగడ్డ ఆజాద్, కొమెరా వెంకట్రావు, రాయబారం వందనం, పూట్ల రామారావు, పిన్నబోయిన వెంకటేశ్వర్లు, కొప్పరపు మల్లికార్జునరావు, దాసరి వరహాలు, లక్ష్మాధికారి, షేక్ కొండ్రముట్ల చిన్న సుభాని, షేక్ కిషోర్, సోదాల సాంబయ్య, ధారా రమేష్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం పల్నాడు జిల్లా రెండవ మహాసభల ఆహ్వాన సంఘ కమిటీని 30 మంది ఆఫీస్ బేరర్లు గాను 20 మంది కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. "గౌరవ అధ్యక్షులుగా సండ్రపాటి సైదా" "అధ్యక్షులుగా ఏ. మారుతీ వరప్రసాద్", ప్రధాన కార్యదర్శిగా "బూదాల శ్రీనివాసరావు", కోశాధికారిగా ఉలవలపూడి రాము, ఉపాధ్యక్షులుగా షేక్ హుస్సేన్ మరొక 15 మంది కార్యదర్శులుగా కాసా రాంబాబు మరొక 15 మంది 20 మంది కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

నేటి ధర్నాను జయప్రదం చేయండి

బీజేపీ నరేంద్ర మోదీ ప్రభుత్వం తన మిత్రుడైన అదానీకి మేలు చేసే స్మార్ట్ మీటర్ల ఒప్పందాన్ని అమలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని, అందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలపై అజమాయిషి చేస్తూ రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ప్రజలపై విద్యుత్ చార్జీల పెంపుతో పాటు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశాలు జారీ చేశారన్నారు. మోదీకి అనుకూలంగా రాష్ట్రంలోని తెలుగుదేశం కూటమి ప్రభుత్వం జీహుజూర్ అనడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుట ఇప్పటికే రూ.15,485 కోట్ల భారాన్ని ప్రజలపై మోపడం జరిగిందని, గృహ వినియోగదారులకు స్మార్ట్ మీటర్లు అమర్చేందుకు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఎన్నికల సందర్భంగా తాము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటు రద్దు చేస్తామని, అక్రమంగా జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు ఏడాది కాలంలో నాలుగు సార్లు విద్యుత్ ఛార్జీలు భారాలను ప్రజలపై మోపడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

తక్షణమే పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలను తగ్గించాలని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించు కోవాలని, విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ సీనియర్ నాయకులు నూతలపాటి చిన్న, నగర కార్యవర్గ సభ్యులు రావుల అంజిబాబు, ఆకిటి అరుణ్ కుమార్, మంగా శ్రీనివాసరావు, చల్లా మరియదాసు, బందారపు యశ్వంత్(శశి) తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ బలోపేతానికి కృషి చేయాలి

దృష్టి పెట్టిందే తప్ప ప్రజల సంక్షేమం కోసం పాటుపడటం లేదన్నారు. జాతి సమగ్రత సమైక్యత కోసం పాటుపడకుండా మోదీ చేతిలో చంద్రబాబు పవన్ కళ్యాణ్‌లు కీలుబొమ్మలుగా మారారని ఆరోపించారు. గతంలో స్మార్ట్ మీటర్లను పగలగొట్టమని చెప్పిన మంత్రి లోకేష్ నేడు అవే స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేయడం అన్యాయం అన్నారు. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలతో పాటు విద్యుత్ ఛార్జీలను కూడా పెంచి ప్రజలను ఇబ్బందులు పాలు చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పార్టీ చేస్తున్న పోరాటాలకు ప్రజల మద్దతు అవసరమన్నారు. చంద్రబాబు, పవన్‌లు ప్రజలపై పెనుభారం మోపుతున్నారని తెలిపారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో కూడా ఇసుక, మట్టి, రేషన్ బియ్యం మాఫియా విచ్చలవిడిగా కొనసాగుతుందని దానిపై త్వరలోనే ఒక కార్యాచరణ రూపొందించి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. జగ్గయ్యపేట పట్టణంలో దీర్ఘకాలంగా నెలకొని ఉన్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ కారిడార్ ప్యాసింజర్ రైల్వే స్టేషన్ డంపింగ్ యార్డ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ ప్రాంతంలో కోట్లాది రూపాయల సున్నపురాయి గనులు ఉన్నప్పటికీ అవి ధనవంతులకు ఉపయోగపడతాయే తప్ప పేదలకు ఏమాత్రం కాదన్నారు. చుట్టుప్రక్కల ప్రాంతాల్లో నెలకొల్పిన సిమెంట్ పరిశ్రమలు కెమికల్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలపై యాజమాన్యాలు దృష్టి పెట్టాలని సూచించారు. అపారమైన టెక్నాలజీ మన సొంతమని రాష్ట్రంలో ఎన్నో వనరులు ఉన్నప్పటికీ మన ప్రభుత్వాలు వాటిని సరిగా వినియోగించుకోవడంలేదని అన్నారు. ఆగస్టు ఒకటి రెండు తేదీలలో జగ్గయ్యపేటలో జరగనున్న ఎన్టీఆర్ జిల్లా మహాసభల సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీలో వేలాదిమంది ప్రజలు హాజరవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు వి.బ్రహ్మం, పొన్నం నరసింహారావు, నందిగామ నియోజకవర్గ కార్యదర్శి చుండూరు సుబ్బారావు, ఎన్టీఆర్ జిల్లా కార్యవర్గ సభ్యులు, విజయవాడ నగర పార్టీ ఉపాధ్యక్షులు లంక దుర్గారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు బుట్టి రాయప్ప, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సోనా రాజు, పెనుగంచిప్రోలు మండల సీనియర్ నాయకులు పద్మాల వెంకటేశ్వర్లు, జగ్గయ్యపేట నియోజకవర్గం కార్యదర్శి అంబాజీ శివాజీ, పట్టణ కార్యదర్శి జూనె బోయిన శ్రీనివాస రావు, నియోజకవర్గం సహాయ కార్యదర్శి కనకపుడి బాబురావు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు పోతు పాక వెంకటేశ్వర్లు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నీలకంఠ శివప్రసాద్, సహాయ కార్యదర్శి రమేష్ బాబు, మహమ్మద్ అసదుల్లా, చల్లాల శివాజీ, మేటికల శ్రీనివాసరావు, షేక్ కరీం, వెంకట్ నారాయణ, మస్తాన్,వాసు, ఆదామ్, న్యాయవాది బుద్దారపు వెంకట్రావు, మహిళా సంఘం నాయకులు ఆదెమ్మ, రాణి, అరుణ, శాంతి పాల్గొన్నారు.

నాటుసారాపై నవోదయం

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజా భాగస్వామ్యంతో కృషి చేయాలని సూచించారు. గ్రామ, మండల, జిల్లాస్థాయి కమిటీలు కూడా క్రియాశీలకంగా పనిచేస్తున్నాయిని.. ఈ కమిటీల సహకారంతో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు దిశగా నడిపించాలని.. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. ముఖ్యంగా ఎ.కొండూరు, విస్సన్నపేట, గంపలగూడెం, రెడ్డిగూడెం మండలాల పరిధిలోని 26 గ్రామాలపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. ఈగెల్ భాగస్వామ్యంతో గంజాయి వంటి మాదకద్రవ్యాలపైనా ఉక్కుపాదం మోపాలని.. ఎక్కడైనా వీటి ఆనవాళ్లు కనిపిస్తే 14405 టోల్‌ఫ్రీ నంబరుకు కాల్ చేయొచ్చన్నారు. నాటుసారా, మాదక ద్రవ్యాలు వంటి వాటివల్ల కుటుంబాలు ఎలా చిన్నాభిన్నమవుతాయనే దానిపై అవగాహన కల్పించాలని ప్రతి విద్యా సంస్థలో క్రియాశీలంగా పనిచేసేలా సమన్వయ శాఖలతో కలిసి పనిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఎస్.శ్రీనివాసరావు, అసిస్టెంట్ జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ ఆర్‌వీ రామశివ, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్లు ఆర్‌బీ పెద్దిరాజు, జె.రమేష్, ఈఎస్‌టీఎఫ్ ఇన్‌స్పెక్టర్ వీవీఎస్ఎన్ వర్మ, ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఎంజీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖులకు ఘన సత్కారం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్: తెలుగు కళావాహిని, జిఆర్ కె పోలవరపు సాంస్కృతిక సమితి, శ్రీ కళాభారతి, సంగీత సామ్రాట్ కళా సంస్థ, కె.వి బ్రహ్మానందం కళా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఆశిష్ ఈవెంట్స్ కళావేదికపై పలు రంగాలలో పేరు గడించిన ప్రముఖులకు ఘన సత్కారం జరిగింది. పద్మశ్రీ డాక్టర్ గజల్ శ్రీనివాస్, విశ్రాంత డిసిపి ఎం కృష్ణమూర్తి నాయుడు, ఆకాశవాణి, దూరదర్శన్ విశ్రాంత సంచాలకులు బివి వెంకటేశ్వర్లు లకు ఘన సత్కారం జరిగింది. చింతకాయల చిట్టిబాబు, కె.వి. బ్రహ్మానందం కార్యక్రమ పర్యవేక్షణ చేశారు. సభకు అధ్యక్షునిగా గోళ్ళ నారాయణరావు వ్యవహరించగా అతిథులుగా శింగంశెట్టి చంద్రశేఖర్, డాక్టర్ గుమ్మా సాంబశివరావు, డాక్టర్ వెన్నా వల్లభరావు, డాక్టర్ ప్రభాకర్, కమ్మిలి శేషుకుమార్, బివి వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

మహాసభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-మచిలీపట్నం: నియోజవర్గ సమితి 25 వ మహా సభ జయప్రదం చేయాలని సిపిఐ నియోజవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక మోదుమూడి శ్రీహరి రావు భవనంలో సిపిఐ నియోజవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6వ తేదీ ఆదివారం నాడు బెల్ కంపెనీ ఆడిటోరియం లో ప్రదర్శన అనంతరం బస్టాండ్ సెంటర్లో బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు సిపిఐ రాష్ట్ర సమితి కార్యదర్శి కే. రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర సమితి కార్యవర్గ సభ్యురాలు పెనుమత్స దుర్గ భవాని, సిపిఐ కృష్ణాజిల్లా సమితి కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు పాల్గొని ప్రసంగిస్తారన్నారు. ఈ ప్రదర్శన సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఓడుగు చైతన్య కుమార్, సిపిఐ నాయకులు మోదుమూడి రామారావు, యర్రం శెట్టి ఈశ్వరరావు, తాటిపర్తి రామకృష్ణ, మోదుమూడి నాగరాజు, బెల్లంకొండ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

వ్యవసాయ లాభాలపై అవగాహన సదస్సు



విశాలాంధ్ర-విజయవాడ: అత్యంత విలువైన అగార్డ్ సమిష్టి వ్యవసాయ పెట్టుబడి, లాభాలపై మందిర దేవల పర్స్ శుక్రవారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో సంస్థ ప్రతినిధులు ప్రసాదరావు, జివి శేషగిరి మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత విలువైన చెట్టు అగార్ ఉడ్ అని ప్రాచీన కాలం నుండి ఆయుర్వేదం, మెడిసిన్,సౌందర్య సాధనాలలో విరివిగా వాడుతున్నారని తెలిపారు. ఈశాన్య దేశాలలో విరివిగా పెరిగే అగార్ ఉడ్ మొక్కలు గత 10 నుండి 15 సంవత్సరాలుగా కేరళ, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్లో విరివిగా సాగు చేస్తున్నారు అని పేర్కొన్నారు. అన్ని అనుమతులతో వేల కోట్ల వ్యాపారం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని తెలిపారు.

ఇంజనీరింగ్, పార్కు కార్మికుల జీతాలు పెంచాలి



విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ఇంజనీరింగ్ కార్మికులకు, పార్కు కార్మికులకు జీతాలు పెంచి వారి కుటుంబాలను ఆదుకోవాలని విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావును శుక్రవారం ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి మూలి సాంబశివరావు మాట్లాడుతూ మునిసిపల్ రంగంలో ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ కార్మికులకు, పార్క్ కూలీలకు, ఆఫీస్ సిబ్బందికి కేటగిరీల వారీగా రూ.21వేల నుంచి 24,500 వరకు వేతనాలు జీవో ఎంఎస్ నెంబర్ 36 ప్రకారం పెంచాలన్నారు. మునిసిపల్ పర్మినెంట్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలు, రిటైర్డ్ అయిన కార్మికుల గ్రాట్యుటీ రాష్ట్ర ప్రభుత్వం సత్వరం విడుదల చేయాలని కోరారు. అనంతరం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి బుద్దె రాజా మాట్లాడుతూ మున్సిపల్ అవుట్ సోర్సింగ్ కార్మికులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని, కోరారు. స్కూల్ స్వీపర్లకు, వాచ్మెన్‌లకు కనీస వేతనాలు రూ.21వేలు అమలు జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఆయా సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే గద్దె అన్ని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర అధ్యక్షులు కెఆర్. ఆంజనేయులు, ఆల్ ఎంప్లాయిస్ మినిస్టీరియల్ నగర అధ్యక్షులు ధారా రాంబాబు, వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు జక్కీ జేమ్స్ పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **VENKATA NEGESWARA RAO KUNDURTHI (Old name), F/O ARAVIND KUNDURTHI,** resident of D.No: 23-9-6, Library street, Satyanarayanapuram, Vijayawada - 520011, Andhra Pradesh. I have changed my name as **VENKATA NAGESWARA RAO KUNDURTHI (New Name).** Hereafter my name is known as **VENKATA NAGESWARA RAO KUNDURTHI (New Name).**

అల్లూరి జయంతి వేడుకలు

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వ మండలంలో శుక్రవారం మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. కోసూరులో క్షత్రియ సంఘం పర్యవేక్షణలోఅల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిందావీరవెంకట నాగేశ్వరరాజు, గ్రామస్తులు మహాలినాగరాజు, బోరుకాటి వెంకటేశ్వరరాజు, బోరు కాటి రామరాజు ,అబ్దుల్ సలాం, కె.వి అప్పారావు, కొండా రంబాబు,మేకారమేష్, పాగోలు రమేష్, ఇబ్రహీంపట్నం నాగేశ్వరావు, కోసూరుప్రకాశరావు పాల్గొన్నారు. అలాగే పెద ముత్తేవిలోక్షత్రియ మసంఘం తరఫున ఈ వేడుకలు నిర్వహించారు. మొవ్వ తాసిల్దార్ కార్యాలయంలో ఈ వేడుకలను తాసిల్దార్ కే.మస్తాన్ పర్యవేక్షణలో నిర్వహించారు. భట్ల పెనుమర్రు గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి వి.ప్రభు కుమార్ పర్యవేక్షణలో సర్పంచ్ మట్టా ఇందిర సతీష్ దంపతులు, ఎంపీపీ కొండేటి ఇందిర చందు దంపతులు పాల్గొని అల్లూరి చిత్రపటానికి నివాళులర్పించారు.

వంగవీటి రంగా జయంతి

విశాలాంధ్ర-చల్లపల్లి: దివంగత వంగవీటి మోహనరంగా జయంతి వేడుకలను చల్లపల్లిలో నిర్వహించారు. స్థానిక పదమూరు వీధిలోని రంగా విగ్రహానికి ఘంటసాల ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేత రావి రాజేశ్వర రావు, జనసేన నేతలు బొందలపాటి వీరబాబు, అడపా రాంబాబు, గంగిశెట్టి రాజేంద్ర, మడమల రంజిత్, అడపా రవి, లంక ప్రసాద్, యడ్లపల్లి బుజ్జి పాల్గొన్నారు.

అల్లూరి, రోశయ్య, పింగళికి నివాళి

విశాలాంధ్ర-చల్లపల్లి: గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధులు అల్లూరి సీతారామరాజు, మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్యల జయంతిని, జాతీయపతాక రూపశిల్పి పింగళి వెంకయ్య వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, కార్యదర్శి పి.వి. మాధవేంద్రరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ సూర్యప్రసాద్, పంచాయతీ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు పాల్గొని నివాళులు అర్పించారు. అల్లూరి, రోశయ్యల చిత్రపటాలకు, పింగళి వెంకయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

అల్లూరికి సీపీ ఘన నివాళి

విశాలాంధ్ర- విజయవాడ (క్రైం): మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు ఆదర్శప్రాయుడని విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు అన్నారు. శుక్రవారం పోలీస్ కమిషనరేట్‌లో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు జరిగాయి. అల్లూరి చిత్రపటానికి సీపీ రాజశేఖరబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం స్వాతంత్రం కోసం పోరాడిన యోధుడని, ప్రజల్లో చైతన్య స్ఫూర్తిని తీసుకువచ్చి స్వాతంత్రం కోసం ప్రాణాలు అర్పించారని తెలిపారు. సాయుధ పోరాట ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దానికి కోసమే తన ప్రాణాలర్పించిన యోధుడన్నారు. అణగారిన వర్గాలు, గిరిజనుల సంక్షేమానికి ఆయన చేసిన పోరాట మరవలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సీఎస్‌బీ అధికారులు, సిబ్బంది, సీపీవో సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బంది కలగకూడదు: కమిషనర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగర ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకూడదని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. ఆయన పర్యటనలో భాగంగా కొత్త రాజరాజేశ్వరిపేట, డాబాకోట్ల సెంటర్, అజిత్‌సింగ్ నగర్, అయోధ్య నగర్ ప్రాంతాల్లో శుక్రవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ జేఎన్ఎన్‌యుఆర్ఎమ్ ఇళ్లలో నివసించే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, మురుగు నీటి పారుదలకు తగిన చర్యలు తీసుకుని పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలన్నారు. కొత్త రాజరాజేశ్వరిపేట రైల్వే ట్రాక్ వద్ద నిర్మాణం దశలో ఉన్న స్టార్మ్ వాటర్ డ్రెయిన్ నిర్మాణ పనులు తక్షణం ప్రారంభించాలని ఆదేశించారు. అనంతరం అయోధ్యనగర్‌లోని అన్నా క్యాంటీన్ సమయపాలన, పారిశుధ్య నిర్వహణ, త్రాగునీటి, వాడుకనీరు సరఫరాకు అంతరాయం లేకుండా ఉండాలన్నారు. అన్న క్యాంటీన్‌కి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుని, ఆహారంలో నాణ్యత, ఇచ్చే టోకెన్లు ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తుండాలని ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ కె.అర్జున్‌రావు, ఈఈ శ్రీనివాసరెడ్డి, ఏఎంవోహెచ్ డాక్టర్ బాబుశ్రీనివాస్ పాల్గొన్నారు.

శాతవాహన ప్రిన్సిపాల్, కరస్పాండెంట్‌పై ఏసీపీకి ఫిర్యాదు

విశాలాంధ్ర-విజయవాడ: శాతవాహన కళాశాలలో ఎయిడెడ్ పద్ధతిలో విధులు నిర్వహిస్తూ జీతాలు పొందుతున్న తమ తప్పుడు సంతకాల దరఖాస్తులు, నకిలీ మనుషుల్ని రాష్ట్ర విద్యాశాఖ సంచాలకులకు చూపించి సరెండర్ చేస్తున్నట్లు అక్రమంగా తొలగించే కళాశాల ప్రిన్సిపాల్ వంకాయలపాటి శ్రీనివాస్, కరస్పాండెంట్ నిడుమోలు రమాసత్యనారాయణలు ప్రయత్నాలు చేస్తున్నారని కళాశాల సిబ్బంది నగర ఏసీపీ కే పవన్ కుమార్‌కు శుక్రవారం నేరపూరిత, నమ్మకద్రోహం, బ్లాక్ మెయిల్ నేరాలు కింద ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ద్వారం వద్ద ఆందోళన నిర్వహించారు. పూర్వ ప్రిన్సిపాల్ ప్రస్తుత భౌతిక శాస్త్ర అధ్యాపకులు జే వీ సత్యనారాయణ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ చేసిన సిబ్బందికి వచ్చే నగదు విషయంలో బ్లాక్ మెయిల్ చేసి లంచం తీసుకోవడం జరిగిందని, ప్రిన్సిపాల్ కరస్పాండెంట్‌ల మీద గతంలో నుండీ అనేక ఫిర్యాదులు ఉన్నాయని, ప్రస్తుతం జూన్ నెల అందవలసిన జీతాలు అందకుండా బిల్లు ఎమైనదో తెలియని అయోమయంలో ఉన్నామని అలాగే గత ఏడాది నుంచి చదువుకున్న విద్యార్థులకు ఫోన్లు చేసి కళాశాలను తీసి వేసాము, మీ మీ ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేట్‌లు ఫలానా ప్రదేశానికి వచ్చి తీసుకోవాలని వారిలో భయాందోళనకు గురి చేస్తున్నారని వివరించారు. వారిపై చర్యలు తీసుకోని విద్యార్థుల భవితను కాపాడాలని కోరారు. కళాశాల బోధనా బోధనేతర సిబ్బంది సంగీతరావు, బ్రహ్మయ్య, యశోద, సురేష్ పాల్గొన్నారు

ఫోటో ట్రేడ్ షో

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : విజయవాడలో ఏపీ ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫోటో ట్రేడ్ షో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్, బీజేపీ నేత బబ్బూరి శ్రీరామ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం స్టాల్స్‌ను సందర్శించి, అక్కడ ప్రదర్శించబడిన కెమెరాలు, ఫోటో పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోటో అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ఓ ముఖ్యమైన భాగమని అన్నారు. ప్రతి రోజు జరిగే ఎన్నో కార్యక్రమాల్లో ఫోటోగ్రాఫర్ పాత్ర ఎంతో కీలకంగా ఉంటుందని చెప్పారు. ఫోటోలు కేవలం ఓ సంఘటనను గుర్తుచేసుకునే సాధనమే కాదు, తరతరాల వరకు గుర్తుండిపోయే చారిత్రక దృశ్యం అని స్పష్టం చేశారు. ఇలాంటి ట్రేడ్ షోలు ఫోటోగ్రాఫర్లకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని వెల్లడించారు. నిర్వాహకులు మాట్లాడుతూ ఈ ఈ షోను ఫోటోగ్రాఫర్లకు పండుగలాంటిదన్నారు. సుమారు ప్రముఖ కంపెనీలు పాల్గొన్నాయని చెప్పారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా అత్యాధునిక కెమెరాలు, లెన్సులు, ఇతర పరికరాలు అందుబాటులో ఉన్నాయన్నారు.

ప్రమాదాల నుంచి కాపాడటమే మాక్‌డ్రిల్ లక్ష్యం

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : రైలు ప్రమాదాలు జరిగినప్పుడు అత్యవసర చర్యలు చేపట్టి ప్రాణనష్టం,అగ్ని ప్రమాదాలు జరగకుండా అన్ని విభాగాల సిబ్బంది ఎటువంటి చర్యలు తీసుకోవాలనే దానిపై మాక్ డ్రిల్ నిర్వహించి అవగాహన కల్పించటమే తమ ముఖ్య ఉద్దేశం అని దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ సేఫ్టీ ఆఫీసర్ (పిసిఎస్ఒ) కె. వెంకట రమణ రెడ్డి,10వ బెటాలియన్ ఎన్‌డిఆర్ఎఫ్ అసిస్టెంట్ కమాండర్ ఎండీ. అస్లాం, డిఆర్ఎం నరేంద్ర ఎ. పాటిల్ స్పష్టం చేశారు. విజయవాడ డివిజన్ జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్‌డిఆర్ఎఫ్) యొక్క 10వ బెటాలియన్, పౌర రక్షణ సంస్థ, అగ్నిమాపక సేవలు, రైల్వే బ్రేక్‌డౌన్ సిబ్బంది, రాష్ట్ర ప్రభుత్వ అత్యవసర ప్రతిస్పందన బృందాల సిబ్బంది సహకారంతో శుక్రవారం రైల్వే స్టేషన్ వద్ద ఉన్నఅప్ యార్డ్ ప్రాంతంలోని మినరల్ సైడింగ్‌లో మాక్ డ్రిల్‌ను నిర్వహించారు.ముందుగా మాక్ డ్రిల్‌లో అగ్ని ప్రమాదం,పట్టాలు తప్పిన సంఘటనలతో కూడిన పెద్ద ఎత్తున రైలు ప్రమాదాన్ని అనుకరించింది, ఈ మాక్‌డ్రిల్‌లో ఏడిఆర్ఎమ్‌లు పి. ఇ. ఎడ్విన్ (ఇన్‌ఫ్రా), శ్రీనివాసరావు కొండా (ఆపరేషన్స్) సహా సీనియర్ అధికారులు, మెకానికల్, మెడికల్, సేఫ్టీ, కమర్షియల్, ఆపరేటింగ్,ఎస్& టి మరియు పబ్లిక్ రిలేషన్స్ విభాగాలకు చెందిన అనేక మంది సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకం పట్టణాల్లో అమలు చేయాలి

విశాలాంధ్ర-తిరువూరు: మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీపై ప్రజా వేదిక డ్వామా పిడి రాము నిర్వహించారు. ఈ ప్రజా వేదికకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వరరావు సామాజిక తనిఖీ ప్రజావేదిక సభలో డ్వామా పిడి రాముకి ఉపాధి హామీ కూలీల పెండింగు కూలి వేతనాలు చెల్లించాలన్నారు. అధికారులు గ్రామాలలో పనులు గుర్తించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపాధి హామీనిధులను ఇతరత్రా పనులకు కేటాయించకుండా పూర్తిగా కూలీలతోనే ఆ నిధులను ఖర్చు చేయాలి. కూలీల కూలీ కనీసం 700 రూపాయలు ఇవ్వాలి సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించి వ్యవసాయతర సమయంలో పనులు కల్పించే కూలీలకు భరోసా కల్పించాలి అని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తిరువూరు పట్టణంలో కూడా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం తిరువూరు నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ నాగుల్ మీరా,నాగరాజు,రాములు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులతో రోడ్లు ప్రారంభోత్సవాలు

విశాలాంధ్ర-పెదపారుపూడి: టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా కూటమి సుపరిపాలనపై జరిగిన అభివృద్ధిని మండలంలోని గురువిందగుంట, మహేశ్వపురం, దూళ్లవానిగూడెంలలో ఇంటింటికి వెళ్లి వివరించారు. ప్రతి ఒక్కరిని సమస్యలు గురువారం రాత్రి అడిగి తెలుసుకున్నట్లు టిడిపి మండల శాఖ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా చలసాని మాట్లాడుతూ ఎంజిఎన్ఆర్ఈజీఎస్ నిధులు వెచ్చించి ఆయా గ్రామాలలో సిమెంట్ రోడ్లను నిర్మించి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో చిన్నారులతో ప్రారంభించారని వివరించారు. ఈ కార్యక్రమాలలో టిడిపి పార్లమెంట్ నియోజ కవర్గ నాయకుడు కలపాల కిషోర్, బిజెపి జిల్లా స్థాయి నాయకుడు దొండపాటి శివాజీ, జనసేన పార్టీ మండల శాఖ అధ్యక్షుడు పోలిశెట్టి నాగ సురేష్, సాగునీటి సంఘం అధ్యక్షుడు కాగిత లక్ష్మీనారాయణ, వీరంకి శ్రీనివాసరావు, గోగం రామారావు, కొమరవల్లి రాజారావు, పెదపూడి బాబురావు, పాల్గొన్నారు.

ట్యాబ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పెడన : పట్టణ మెప్మా పరిధిలో పని చేస్తున్న స్వయం సహాయక సంఘాలు డ్వాక్రా రిసోర్స్ పర్సన్ 22 మంది ఆర్పిలకు రూ. 5.5 లక్షల వ్యయంతో మంజూరు చేసిన ట్యాబ్‌లను పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ శుక్రవారం పంపిణీ చేశారు. మహిళలు సాంకేతికను అందిపుచ్చుకుని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని కోరారు. మహిళ సాధికారత కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మెప్మా టిఎంసి ఎమ్. ఆనంద్ బాబు, పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు యక్కల. శ్యామలయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ ఖయ్యూం (హన్సు), బూసం, ఆనందరావు, కమ్మగంటి. వెంకటేశ్వ రరావు, పరసా జితేంద్ర, సిటలు వెంకటలక్ష్మి, స్వాతిపద్మ తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే డెంగీ నిర్మూలన

విశాలాంధ్ర-కృత్తివెన్ను: పరిసరాల పరిశుభ్రతతోనే అత్యంత ప్రమాదకరమైన డెంగ్యూ వ్యాధిని నిర్మూలించవచ్చునని సీతనపల్లి వైద్య అధికారిణి బి.మధిని అన్నారు. డెంగ్యూ వ్యాధి నిర్మూల మాసోత్సవాలలో భాగంగా మాట్లం గ్రామంలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి మాట్లాడుతూ డెంగ్యూ, ఫైలేరియా, మలేరియా లాంటి వ్యాధులు దోమకాటు వల్ల వస్తాయని వివరించారు. వర్షాకాలంలో పరిసరాల్లో ఉండే మురికి నీటి గుంటలే దోమలు పెరగడానికి కారణం అని అన్నారు. నివాసాల ఉండే ప్రాంతంలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రతి ఒక్కరు రాత్రి సమయాలలో దోమకాటుకు గురికాకుండా తన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ కే గంగాధర్ రావు హెచ్ఎస్ ఈ మేరీ గ్రామస్తులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సీపీఐ నియోజవర్గ కార్యదర్శిగా గూడపాటి ప్రకాష్‌బాబు

విశాలాంధ్ర - గుడివాడ : భారత కమ్యూనిస్టు పార్టీ గుడివాడ నియోజవర్గ కార్యదర్శిగా గూడపాటి ప్రకాషబాబు, సహాయ కార్యదర్శిగా చింతలూరి సత్యనారాయణలు ఏకగ్రీవంగా ఎన్నికయారు. శుక్ర వారం స్థానిక ఏలూరురోడ్‌లోని పార్టీ కార్యాలయంలో జరిగిన సీపీఐ సమావేశంలో ఈ మేరకు జిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్‌లు సిపిఐ 23వ మహాసభలో నూతన కమిటిని ఏకగ్రీంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. కమిటి సభ్యులుగా దుప్పల వెంకటనరసింహరావు. గుజ్జర్ల మూడి శేషబాబు, ఎండి షాదిక్, డి.రామకృష్ణ, వి.నాగరాజులు ఎన్నికయ్యారు.

ఆర్టీసీ డిపో వద్ద ఉద్యోగుల ధర్నా

విశాలాంధ్ర- ఉయ్యూరు: అపరిష్కృతంగా ఉన్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ ఎంప్లాయిస్ యూనియన్ ఉయ్యూరు డిపో ఉద్యోగులు శుక్రవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో డిపోగ్యారేజి గేటు ఎదుట ధర్నా చేశారు. యూనియన్ జిల్లా కార్యదర్శి వైవీ రావు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర కమిటీ పిలుపుమేర డిపోగ్యారేజి గేటు ఎదుట ధర్నాచేసి నిరసన ద్వారా యాజమాన్యానికి తెలియ పరిచామన్నారు. కోశాధికారి కేవీ రావు, డిపో అధ్యక్ష కార్యద ర్శులు టీవీఎస్ నారాయణ, రవికుమార్, ఉద్యోగులు పాల్గొన్నారు.

పాఠశాలలో పుస్తక సామాగ్రి వితరణ

విశాలాంధ్ర-పమిడి ముక్కలు: వేల్పూరు ఎంపిపి పాఠశాలలో గ్రామ మాజీ సర్పంచ్ తిరుమలశెట్టి బోసు బాబు సొంత నిధులు రూ.7వేలు విలువ చేసే పుస్తక సామాగ్రి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మీఓ 1 ఐ.పద్మారాణి మాట్లాడుతూ ప్రతి విద్యార్థుల పట్ల వితరణ స్వభావం కలిగి ఉండాలని, తన గ్రామ పాఠశాలపై మమకారంతో విద్యార్థులకు నోటుపుస్తకాలు పెన్నులు పెన్సిళ్ళు వితరణ చేయటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాని బాబు వైస్ యంపిపి కొడమంచిలి మహేష్ బాబు గంజాల సీతారామయ్య వైసిపి నేతలు వై.గణేష్ పి.చంద్రపాల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

విశాలాంధ్ర-పెదపారుపూడి: మండల కేంద్రమైన పెదపారుపూడి విద్యుత్ సబ్స్టేషన్ 33/11కెవి యల మర్రు ఫీడర్ పరిధిలోని ఈదుల మద్దాల, చినపారుపూడి, అప్పికట్ల, జువ్వనపూడి గ్రామాలలో విద్యుత్ లైన్స్ నకు దగ్గరలో గల చెట్లను తొలగించే విషయమై విద్యుత్ సరఫరా లో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అంతరాయం కలుగుతుందని ఏఈ వర కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

చిరస్మరణీయుడు వీఎం రంగా: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గుడివాడ : పేద, బడుగు, బలహీనవర్గాలకు అండగా ఉంటూ అనేక సమస్యలపై పోరాడిన ధీశాలి వంగవీటి మోహనరంగా అని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఆయన 78వ జయంతిని టిడిపి జనసేనల అధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక ఎజికె సెంటర్, బేతవోలు, తదితర ప్రాంతాలలోని రంగా విగ్రహాలకు పూలమాల వేసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, స్టేడియ కమిటీ ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్‌లు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాలలో పెనుమార్పులు తెచ్చిన నాయకుడు రంగా అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, రాధరంగా మిత్ర మండలి నాయకులు పాల్గొన్నారు.

సందు పవన్ అధ్వర్యంలో

రంగా జయంతిని జనసేన నాయకుడు సందు పవన్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత రంగా చిత్రపటానికి జనసేన నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పేర్ని జగన్, కొడమల గంగాధర్, సయ్యద్ నజీర్, సీతాల సుభాషిని, వడ్డే కోటేశ్వరమ్మ, బొల్లవరపు వెంకన్న, సైదా,చంటి, నాగబాబు, రాంబాబు, రాము, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి వీధి విక్రయదారుని పేరూ నమోదు కావాలి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరంలో జరుగుతున్న సర్వేలో ప్రతి వీధివిక్రయదారుని పేరు నమోదు కావాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. నగరంలోని అన్ని వీధుల్లో విక్రయాలు నిర్వహించే వారిని ఈసర్వే పరిధిలోకి తీసుకురావటం జరిగిందన్నారు. గతంలో నిర్వహించిన సర్వేలో 17వేల మంది వీధివిక్రయ దారుల సమాచారం అందుబాటులో ఉందని, వీరితో పాటు కొత్తగా వీధివిక్రయాలు చేసుకునేవారిని కూడా ఈ సర్వే పరిధిలోకి తీసుకురావటం జరిగిందని, ప్రతి ఒక్కరూ ఈ సర్వేలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ సర్వే పరిదిలోకి వచ్చే వారి నుంచి రూ.200 కట్టించుకుని ప్రతి ఒక్కరికీ గుర్తింపు కార్డు, వెండింగ్ సర్టిఫికెట్ మంజూరు చేస్తారని తెలిపారు. తద్వారా తమ వ్యాపారాలు సజావుగా జరుపుకునేందుకు జరుపుకునేందుకు ఈ గుర్తింపు కార్డులు పని చేస్తాయని తెలిపారు. నగరంలోని వార్డు వెల్ఫేర్ సెక్రటరీలు, రిసోర్స్ పర్సన్స్ ద్వారా నిర్వహించే ఈ సర్వేలో వివిధ రకాల వ్యాపారాలు చేసుకునే వీధి విక్రయ దారులు తప్పనిసరిగా సహకరించాలని సూచించారు.

20న బీసీల సమస్యలపై చలో ఢిల్లీ

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : దేశంలో 50% పైబడి ఉన్న బీసీ సామాజిక వర్గానికి దశాబ్దాలుగా అన్యాయం జరుగుతూనే ఉంది. అలాగే అనేక ప్రధానమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న ఛలో ఢిల్లీ పిలుపునిస్తున్నామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ లగుడు గోవిందరావు తెలిపారు. శుక్రవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గానికి జనాభా ప్రతిపదికన సామాజిక ఆర్థిక విభిన్న రంగాల్లో జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో పూర్తిగా అన్యాయం జరుగుతుంద న్నారు. జనగణనతో పాటు కులగణను కూడా చేపట్టాలని,బీసీ సామాజిక వర్గానికి చట్టసభల్లో 50% రిజర్వేషన్ కల్పించాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, బీసీ రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని, వంటి ప్రధానమైన డిమాండ్లతో 20నచలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపడుతున్నాం ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బీసీ నాయకులు మరిచర్ల వెంకటేశ్వరరావు, గిద్ద శ్రీనివాస్ నాయుడు, జగదీష్, రాఘవయ్య, యుగంధర్, సాయి కుమార్, రఘు సాయి, హరీష్ నాయుడు వెంకట్, ప్రభు, తదితరులు పాల్గొన్నారు

అభివృద్ధి పనులు ప్రారంభం

విశాలాంధ్ర - ఘంటసాల: మండల పరిధిలోని బిరుదుగడ్డ నుంచి దాలిపర్రు వరకు ఉన్న గుండేరు కరకట్టల అభివృద్ధి పనులను అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ రూ.48 లక్షలతో 3.2 కిలోమీటర్లు కరకట్టలను అభివృద్ధి పనులు చేయనున్నట్లు తెలిపారు. రైతులు దగ్గరుండి చూసుకోవాలన్నారు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తుమ్మల చౌదరిబాబు, శ్రీకాకుళం డీసీ చైర్మన్ అయినపూడి భానుప్రకాష్, నీటి సంఘం అధ్యక్షులు నిడమానూరి దిలీప్ కుమార్, పరిశే చలపతి, టీడీపీ నేతలు బండి పరంత్వరరావు, వీరమాచినేని భవాని ప్రసాద్, దోనేపూడి శ్రీనివాస్, డ్రైనేజీ డిఈ జె.బాబా నాయక్, ఏఈఈ చిరంజీవి పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తాం

విశాలాంధ్ర-గన్నవరం: రాష్ట్రంలో ఇల్లు లేని ప్రతి ఒక్క పేదవానికి ఇళ్ల స్థలాలు ఇస్తామని ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు హామీ ఇచ్చారు. బాపులపాడులోని హనుమాన్ నగర్‌లో శుక్రవారం సుపరిపాలన తొలి అడుగు కార్య క్రమం నిర్వహించారు ఆయన మాట్లాడుతూ హనుమాన్ నగర్ లో ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతూ న్నాయా అనే తిరుగుతూ ప్రభుత్వ పథకాలు వివరించారు.ఇళ్ల స్థలాల దరఖాస్తులు ఆన్లైన్లో చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దయ్యాల రాజేశ్వరరావు, ఆరుమళ్ళ వెంకట కృష్ణారెడ్డి, చిరుమామిళ్ల సూర్యం,పుట్ట సురేష్ ముల్పూరి సాయి కళ్యాణి, గుండపనేని ఉమా ప్రసాదు, చింతల వెంకట శివ అప్పారావు, చిన్నల చిన్న,దుట్ట శ్రీమన్నారాయణ,అట్లూరు శ్రీను, గార్లపాటి రాజేశ్వరరావు యోగి రెడ్డి పాపారావు పాల్గొన్నారు.

మన్నెం వీరుడు అల్లూరికి నివాళి

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొని అశువులు బాసిన అల్లూరి సీతారామరాజుకు విస్సన్నపేట రెవిన్యూ అధికారులు, సిబ్బంది శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. ఆయన జయంతిని పురస్కరించుకుని అల్లూరి చిత్రపటానికి తొలుత పూలమాల వేశారు. అనంతరం గిరిజన ప్రజల్లో స్వాతంత్ర్య సంగ్రామ స్ఫూర్తిని నింపి, ఉద్యమవీరునిగా మరణించిన అల్లూరి గురించి వివరించారు.

కార్యక్రమంలో తహశీల్దారు కె.లక్ష్మీకల్యాణి, డిప్యూటీ తహశీల్దార్లు హేమప్రసాద్, సుధాకర్, ఆర్ఐ సుజాత, పలువురు రెవిన్యూ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

లైసెన్స్ పొందిన దుకాణాల్లోనే మద్యం కొనాలి: సీఐ

విశాలాంధ్ర-గన్నవరం: నియోజకవర్గ పరిధిలోని గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు మండలాలలోని లైసెన్స్ పొందిన రిటైల్ మద్యం దుకాణాలు వద్ద నుండి మాత్రమే మద్యం కొనుగోలు చేయాలని, ఇక్కడ కన్నా తక్కువ ధరకు ఇస్తాము అంటే వారి మాటలు నమ్మి నకిలీ మద్యం కొనుగోలు చేసి మోసపోవద్దు అని, నకిలీ మద్యం వినియోగించి ప్రాణం మీదకు తెచ్చుకొని కుటుంబాలు రోడ్డున పడి ఇబ్బందులు పడతారని అలాంటి వారిని ప్రోత్సహించే వారు కూడా శిక్షార్హులు అవుతారని గన్నవరం ఎక్సైజ్ సిఐ డి.సురేఖ పేర్కొ న్నారు. అనధికారంగా మద్యం అమ్మకాలు గురించి ఎటువంటి సమాచారం తెలిసిన మా టోల్ ఫ్రీ నెంబర్ 14405 తెలియజేయాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆమె అన్నారు

రేపు సీనియర్ బేస్బాల్ జట్ల ఎంపిక

విశాలాంధ్ర - విజయవాడ స్పోర్ట్స్ : కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల బేస్ బాల్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో ఈ నెల 6వ తేదీన సీనియర్ బేస్ బాల్ స్త్రీ, పురుషుల జట్ల ఎంపికలు నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి కృష్ణాజిల్లా బేస్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సరళ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికలు నాగాయలంక లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. ఎంపికైన క్రీడాకారులు జూలై 12వ తేదీ నుండి 14వ తేదీ వరకు శ్రీ సత్య సాయి జిల్లా, కదిరి లో జరగబోయే 7 వ సీనియర్ రాష్ట్రస్థాయి బేస్బాల్ పోటీలలో పాల్గొంటాయని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు 6 తేదీ మధ్యాహ్నం 12 గంటలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాగాయలంక లో హాజరుకావాలని సూచించారు. ఎంపికల లో పాల్గొనే క్రీడాకారులు తమ ఆధార్ కార్డును తప్పనిసరిగా తీసుకొని రావాలని తెలిపారు

ప్రతి ఇంటికి అభివృద్ధి, సంక్షేమం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పెడన : కూటమి ప్రభుత్వం ఏడాది సుపరిపాలనలో ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణంలో 9వ వార్డు మొగ్గయ్య కాలనీలో నిర్వహించిన సుపరిపాలనలో తొలిఅడుగు, ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. తొలుత విఘ్నేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి.., ఇంటింటికి టీడీపీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కాలనీలో ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధి, అందుతున్న సంక్షేమం గురించి ప్రజలకు వివరించారు. ప్రజలతో మమేకమై ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా ఈ ప్రాంత వాసులు ఎదుర్కొంటున్న కరెంటు సరఫరా సమస్యను త్వరలోనే పరిష్కారం కానున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షుడు యక్కల. శ్యామలయ్య, ప్రధాన కార్యదర్శి వాహబ్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ అబ్దుల్ ఖయ్యూం (హన్ను), వార్డు ఇన్చార్జులు కమ్మగంటి వెంకటేశ్వరరావు (బాబు), పరసా జితేంద్ర, వెలికట్ల ప్రసాద్,అజయ్ కుమార్, యక్కల. బసవ, తెలుగుదేశం పార్టీ నాయకులుబట్ట. శంకరరావు, పరసా. సూర్యనారాయణ, మేడక. కిషోర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

దస్తావేజులు పోయినవి

అశోకనగర్, కానూరు గ్రామం, పెనమలూరు మండలం, కృష్ణా జిల్లా, విజయవాడ. డోర్ నెం. 10-98రు, యందు నివసిస్తున్న **వడ్డే సుధీర, భర్త (లేట) యుగంధర్.** మా కుటుంబ ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు డాక్యుమెంట్ **నెం. 4998/2016, ది. 22-07-2016** అను డాక్యుమెంటును వ్యాపార లావాదేవీల నిమిత్తము పైన పేర్కొన్న అడ్రసు నందు ఉంచగా, సదరు దస్తావేజులను **ది.25-6-2025**వ తేదీన మా వద్ద పనిచేసే ఎస్.కె.సర్దార్‌కు ఫోటోస్టాట్ తీయించుట కొరకు తీసుకొని వెళ్ళుచుండగా మార్గమధ్యలో పోయినవి. ఇప్పటి వరకు దొరుకుటయని వెతికినాము. ఎంత వెతికినా అవి దొరకలేదు. పైన తెలిపిన దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది ఫోన్ నెంబరుకు గాని పై చిరునామాకు గాని తెలియజేయగలరు.

వడ్డే సుధీర, సెల్ : 9963443279

ఘనంగా కొణిజేటి రోశయ్య జయంతి

విశాలాంధ్ర-పొన్నూరు : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి, మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య 93వ జయంతి పొన్నూరు పట్టణంలోని ఇందిరా సేవా వికాస్ వృద్ధాశ్రమంలో శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వృద్దాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. నంబూరు నాగభూషణం, వీఎన్‌కేసీ జీఎఫ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ భట్టిప్రోలు ఆలపాటి సాంబశివరావు, ఉమ్మడి గుంటూరు జిల్లా ఉపాధ్యక్షుడు, బాపనపల్లి లక్ష్మీ ప్రభాకర్ రావు, కోట రవికుమార్, అవ్వారు వెంకటేశ్వర్లు, లింగమల్లు మోహన్‌కృష్ణ, తాటికొండ వెంకట శివరామకృష్ణ, తాత రాజేంద్ర ప్రసాద్ రావు, తాటికొండ ఉమామహేశ్వరరావు, పి.రమేష్, కొల్లిపర రమేష్, కె.సాయిబాబు, షణ్ముఖ రాజ్‌కుమార్, జవ్వాజి సత్యనారా యణ, ఆలపాటి గుప్త, జయసేన గుప్తా, గండు శ్రీనివాసరావు కొణిజేటి రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కొణిజేటి రోశయ్య జయంతి

విశాలాంధ్ర-వినుకొండ : స్థానిక నరసరావుపేట రోడు లోని ప్రభుత్వ చీఫ్ విప్ జివి ఆంజనేయులు, రోశయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య నిబద్ధతకు, నిజాయితీకి మారుపేరు అని కొనియాడారు. సుదీర్ఘ రాజకీయ జీవితంలో అనేక పదవులు చేపట్టి, రాష్ట్ర అభివృద్ధికి విశేష కృషి చేశారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రిగా, ఆర్థికమంత్రిగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మన్యం వీరుడు 'అల్లూరి'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని అఖిల భారత పంచాయతీ పరిషత్ (ఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు మరియు అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు కీర్తించారు. స్థానిక అమరావతి రోడ్డు భారత్ పేట 3వ లైనులో ఉన్న సేవా సదన్ కార్యాలయం వద్ద సేవా సదన్ వ్యవస్థాపక అధ్యక్షులు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు మిరియాల గోపి కుమార్, ప్రసాద రావుల ఆధ్వర్యంలో వంగవీటి మోహనరంగా జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మోహన రంగాకు నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామ రాజు మన్యం ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయే విధంగా వారిని చైతన్యపరిచి బ్రిటిష్ సామ్రా జ్యాన్ని గడగడలాడించి తిరుగుబాటు చేసిన ధైర్యశాలి, వీరుడు అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాలకు ఎనలేని అభ్యున్నతి కోసం కృషి చేసిన వంగవీటి సేవలు మరువలేనివన్నారు. మిరియాల గోపి కుమార్ మాట్లాడుతూ వంగవీటి మోహనరంగా భౌతికంగా దూరమై 37 సంవత్సరాలైనా ప్రజలు గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. ఉప్పు వెంకట రతయ్య, త్రిపుర కుమార్, అమ్మ శ్రీనివాస్ నాయుడు, గున్నం సాయిబాబు, తుపాకుల శంకరు, చింతమ శ్రీనివాసరావు, బైరా పోతురాజు, తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచేందుకు ప్రత్యేక కార్యాచరణ : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: గుంటూరు నగరంలో ఈనెలాఖరు నాటికి ప్రజలు మెచ్చేలా పారిశుధ్యాన్ని అందించేందుకు నగర పరిధిలోని 3 నియోజకవర్గాల వారీగా ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యురాలు గల్లా మాధవితో కలిసి, పశ్చిమ నియోజకవర్గంలో కార్పొరేటర్లు, ప్రజారోగ్య కార్యదర్శులు, ఇన్స్పెక్టర్లతో పారిశుధ్యం మెరుగు కోసం ప్రత్యేక సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, మన గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ఉన్నటువంటి మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని 57 ఎలక్షన్ వార్డ్స్ ని ఒక్కొక్క వార్డ్ ఒక్కొక్క శానిటరీ డివిజన్‌గా చేస్తూ అక్కడ కావాల్సినటువంటి కార్మికులు, పుష్ కాట్స్, ట్రాక్టర్లు, ఇతర వస్తువుల కేటాయింపు చేసి, మ్యాపింగ్ చేస్తున్నామన్నారు. మ్యాపింగ్ చేసే ప్రక్రియలో శాసన సభ్యులు, కార్పొరేటర్ల సూచనలు తీసుకుంటున్నామన్నారు. సమీక్షలో కొన్ని డివిజన్లలో కార్మికుల కొరత, డెప్యుటేషన్లు, సరిపడా పుష్ కాట్స్, వస్తువులు లేకపోవడం గుర్తించామని, వాటిని త్వరలోనే అందిస్తామని తెలిపారు. నూరు శాతం ఇంటింటి చెత్త సేకరణ చేసేలా ఏఐ టెక్నాలజీ ద్వారా పర్యవేక్షణ చేస్తామని తెలిపారు. శాసన సభ్యులు మాధవి మాట్లాడుతూ గుంటూరు పశ్చిమ నియోజక వర్గాన్ని పర్యావరణహిత, పరిశుభ్ర నియోజకవర్గంగా తీర్చిదిద్దుకోవడానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు కృషి చేస్తామన్నారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్, సిఎంఓహెచ్ డాక్టర్ అమృతం, ఎంహెచ్‌ఓల(ఇంచార్జి) సోమశేఖర్, ఎస్ఎస్ లు ప్రసాద్, రాజేష్, కార్పొరేటర్లు, ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించండి : ప్రత్తిపాటి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ఆటోనగర్‌లో గతంలో జరిగిన కేటాయింపుల ప్రకారమే ప్లాట్లు నిర్వహించుకునేలా చర్యలు తీసుకోవాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టి పిచ్చిచెట్లను తొలగించి విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని, అదనంగా 3.50 ఎకరాలు కేటాయించాలని, ఎస్సీ ఎస్టీల ప్లాట్లు వారే వినియోగించుకునేలా చూడాలని పట్టణ పరిధిలోని ఆటోనగర్ కార్మికులు, మోటార్‌వర్క్స్ వెల్ఫేర్ యూనియన్ సభ్యులు మాజీమంత్రి, శాసన సభ్యులు ప్రత్తిపాటిని కోరారు. చిలకలూరిపేట ఆటోనగర్లో 318 ప్లాట్లకు డీడీలు కట్టిన స్థానికులకే ప్లాట్లు కేటాయించాలని, స్థానికేతరు లకు ఇవ్వడంవల్ల సమస్యలు ఏర్పడతాయని కార్మికులు ప్రత్తిపాటికి తెలిపారు. శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి గ్రీవెన్స్ నిర్వహించారు. ఆ సమయంలో స్థానికులతో పాటు, ఆటోనగర్ వర్కర్స్ ఆయనకు తమ సమస్యలు తెలియచేస్తూ వినతిపత్రం అందించారు. కార్మికులు చెప్పింది శ్రద్ధగా విన్న ప్రత్తిపాటి సమస్యల పరిష్కారం దిశగా వెంటనే స్పందించారు. అప్పటి కప్పుడే ఏపీ.ఐ.ఐ.సీ డైరెక్టర్ అభిషేక్ చక్రవర్తికి ఫోన్ చేసి మాట్లాడారు. ఎమ్మెల్యే సూచనలపై స్పందించిన డైరెక్టర్ వీలైనంత త్వరగా సమస్యల్ని పరిష్కరించి కార్మికులకు న్యాయం చేస్తానన్నారు. ఆటోనగర్ విస్తరణ కోసం అవసరమైతే అదనంగా భూమి సేకరించాలని ప్రత్తిపాటి స్థానిక ఎమ్మార్వోకు సూచించారు. ఆటోనగర్ సమస్యలపై ప్రత్తిపాటిని కలిసిన వారిలో సాంబశివ రావు (బుజ్జి మేస్త్రీ), కొండలు, నభీఖాన్ టింకర్‌బాబు, ఏపీ.ఐ.ఐ.సీ జోనల్ మేనేజర్ నరసింహారావు ఉన్నారు.

పదోన్నతులు వెంటనే ఇవ్వండి

– ఏపీపీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణారావు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఆర్టీసీ ఉద్యోగులకు గత ఆరేళ్లుగా పెండింగ్‌లో ఉన్న పదోన్నతులు వెంటనే ఇవ్వాలని ఏపీపీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎన్‌వీ కృష్ణారావు డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గుంటూరు డిపో–1 వద్ద యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం గేట్ మీటింగ్ నిర్వహించారు. యూనియన్ నాయకులు డీవీ స్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన కృష్ణారావు మాట్లాడుతూ ఆర్టీసీలో ఖాళీ ఉన్న 10 వేల మంది సిబ్బంది నియామకాలకు ప్రభుత్వం వెంటనే అనుమతులు ఇవ్వాలని కోరారు. ఎలక్ట్రికల్ బస్సులను ఆర్టీసీయే సొంతంగా కొనుగోలు చేయాలని, ఆ బస్సుల నిర్వహణ కోసం డిపోలను ప్రైవేటు ఆపరేటర్లకు లీజుకు ఇచ్చే విధానాన్ని విరమించుకోవాలని కోరారు. 11వ పీఆర్సీ 24 నెలల బకాయిలు వెంటనే చెల్లించాలని, 12వ పీఆర్సీ కమీషన్‌ను వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ ఉద్యోగులకు గ్రాట్యూటీ, టెర్మినల్ ఎన్‌క్యాష్‌మెంట్ తక్షణమే చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. టిమ్స్ డ్యామేజీల పై రికవరీలను నిలుపుదల చేయాలన్నారు. కాలం చెల్లిన బస్సుల బ్రేక్ డౌన్‌కు గ్యారేజీ సిబ్బందిని బాధ్యులను చేసి అక్రమ చార్జ్‌షీట్లు ఇచ్చే విధానాన్ని నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఉద్యోగ భద్రత సర్క్యులర్ 01/2019 యధావిధిగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. తొలుత యూనియన్ నాయకులు, కార్యకర్తలు, కార్మికులు ప్లకార్డులు, పతకాలు చేతబూని బస్టాండ్ ఆవరణలో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో యూనియన్ గుంటూరు డిపో–1 కార్యదర్శి జె.రత్నాకర్, డిపో–2 సెక్రటరీ శిఖాత్రిలోచన దత్తు, వలి పాల్గొన్నారు.

రాజధాని నిర్మాణానికి భూములు ఇవ్వం

– గ్రామసభలో దామరపల్లి రైతులు

విశాలాంధ్ర-తాడికొండ : రాజధాని నిర్మాణానికి తాము భూములు ఇచ్చేది లేదని దామరపల్లి రైతులు తేల్చి చెప్పారు. భూ సమీకరణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని దామరపల్లి, ఫణిదం, బండారుపల్లి గ్రామాలలో అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమ అభిప్రాయాలను తెలియజేశారు. ఒక్క రైతు మినహా మిగిలిన రైతులు అందరూ రాజధాని నిర్మాణానికి తమ భూములు ఇవ్వమని, తాము గుంటూరుకు అతి సమీపంలో ఉన్నామని, ఏ అవసరం వచ్చినా క్షణాల్లో గుంటూరులో తేలుతామని అలాంటిది తాము రాజధానికి భూములు ఇవ్వమని ఇక్కడ భూముల ధరలు కోట్లు పలుకుతున్నాయని అన్నారు. అలాంటిది భూములు ఇచ్చి ఇబ్బందిపడే బదులు ఇవ్వకుండా ఉండటమే ఉత్తమమని తాము భావిస్తున్నామని దామరపల్లి గ్రామానికి చెందిన గొంది హరిబాబు స్థానిక శాసన సభ్యులు తెనాలి శ్రావణ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. తాము గుంటూరుకు చాలా దగ్గరగా ఉన్నామని, అంతా చిన్న, సన్నకారు రైతులు కూలి పనులు చేసు కొని జీవనం సాగించే వారమని మా గ్రామ చుట్టుపక్కల వెంచర్లు వచ్చాయని, పట్టణ సంస్కృతి ఇక్కడ కొట్టొచ్చినట్లు కనబడుతుందని తమ గ్రామాన్ని గుంటూరులో విలీనం చేయాలని ఫణిదం గ్రామానికి చెందిన కగ్గ వెంకటేశ్వర్లు అనే రైతు కోరారు. భూములు ఇవ్వటానికి ఫణిదం గ్రామ స్తులు అంగీకరించలేదు. రెవెన్యూ సమ స్యలను పరిష్కరించకుండా భూము లను ఎలా ఇవ్వాలని, తన పొలాన్ని సర్వేచేయాలని రెవెన్యూ అధికారులు చుట్టూ తిరుగుతున్న తనను పట్టిం చుకోవడం లేదని నెలలు తరబడి కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నా రని గొర్లవాని పాలెం మాజీ సర్పంచ్ ఓరుగంటి శ్రీనివాసరావు ఆక్రోశం వెళ్లగక్కారు. రాజధాని నిర్మాణానికి తమ భూములు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని బండారుపల్లి రైతులు అంగీ కరించారు. స్థానిక శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ భూ సమీకరణ, సేకరణ, రాజధాని అభివృద్ధిపై మాట్లాడారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-మాచర్ల : సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నేషనల్ సైబర్ క్రైమ్ చీఫ్ అడ్వైజర్ ప్రదీప్ కుమార్ కొత్తపల్లి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎస్వీఆర్ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ యనమదల వెంకటరామయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని పలువురు సైబర్ నేరగాళ్లు నేరాలకు పాల్పడుతున్నారన్నారు. సెల్‌ఫోన్‌లోని తెలియని యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోకూడదన్నారు. ఏటీఎంల వద్ద డబ్బులను విత్‌డ్రా చేసే సమయాలలో పాస్‌వర్డ్‌ను ఎవరికి కనిపించకుండా ప్రెస్ చేయాలన్నారు. సైబర్ క్రైమ్ విభాగంలో ఉద్యోగ అవకాశాల గురించి విద్యార్థులకు ఆసక్తి కలిగే విధంగా తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ సంధ్యారాణి, ఏఎస్ఐ రమేష్, కళాశాల డైరెక్టర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారుడికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - వినుకొండ : జేకేఎల్ కబడ్డీ లీగ్ హర్యానా రాష్ట్రంలో నిర్వహిస్తున్న జాతీయ కబడ్డీ పోటీలలో బెంగుళూరు టైగర్స్ తరఫున పాల్గొంటున్న వినుకొండకు చెందిన నాగళ్ళ మంజునాథ్ అనే క్రీడాకారుడు శిక్షణ తదితర అవసరాల కోసం ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ సహాయం నిమిత్తం రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ వారిని సంప్రదించాడు. రోటరీ వారు వెంటనే స్పందించి తమ యువజన సేవా కార్యక్రమంలో భాగంగా ఈ యువ క్రీడాకారుడుకి గురువారం సాయంత్రం ఎం. ఎస్ ఎలెక్ట్రికల్స్ షో రూమ్ వద్ద జరిగిన కార్యక్రమంలో రూ. 20వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ నూతన కార్యదర్శి షేక్‌బాజీ, కోశాధికారి పొత్తూరి నవీన్, సుధాకర్, ఉపకార్యదర్శి సాదినేని శ్రీనివాసరావు, సీనియర్ రోటరీ సభ్యులు బత్తుల శ్రీనివాసరావు, గుత్తా గురునాధం , జాలాది నాగ ప్రసాద్ పాల్గొన్నారు.

గ్రామ కార్యదర్శిగా వెంకట సత్యనారాయణ

విశాలాంధ్ర-తుళ్లూరు : తుళ్లూరు మండలం మోదులం కాయపాలెం సీపీఐ గ్రామ కార్యదర్శిగా మధిర వెంకట సత్యనారాయణను ఏకగ్రీవంగా శుక్రవారం ఎన్నుకున్నారు. గ్రామ సహాయ కార్యదర్శిగా మధిర పిచ్చయ్య, కన్నారావులను ఎన్నుకోవడం జరిగింది. తొలుత గ్రామ మహాసభ జరిగింది. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను సీపీఐ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాల శివశంకర్ రావు దుయ్యపట్టారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు, ఖమ్మంపాడు దేవుని దయ, గ్రామస్తులు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి : ఏపీ ఐడీసీ ఛైర్మన్ దేగల

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన గొప్ప నాయకుడు వంగవీటి మోహనరంగా అని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్ అన్నారు. రంగా జయంతిని పురస్కరించుకొని పాత గుంటూరు ఆంజనేయస్వామి గుడి వద్ద నున్న రంగా విగ్రహానికి చైర్మన్ దేగల ప్రభాకర్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా దేగల ప్రభాకర్ మాట్లాడుతూ రంగా ప్రజల మనిషి, పేదల నాయకుడు అని కొనియాడారు. ఆయన చివరి శ్వాస వరకు పేదలకి అండగా నిలబడ్డారని, రంగా ఆశయాల సాధనకు అందరూ కలిసి కట్టుగా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో యర్రంశెట్టి వేణు, యర్రగోపు నాగేశ్వరావు, యడ్ల నాగమల్లేశ్వరావు, ఇర్రి సాయి, తోట అక్కి, కోగలని సుబ్బారావు, అల్లం బాజీ, రాగం సదాశివరావు, పొన్నెగంటి శ్రీను, మానస ప్రభు, చెన్నంశెట్టి చక్రపాణి, జెడ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ కుట్రలో భాగమే శిలాఫలకం ధ్వంసం

విశాలాంధ్ర - పిడుగురాళ్ల : పట్టణంలోని జానపాడు రోడ్డులో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనుల శంకుస్థాపన శిలాఫలకం ధ్వంసం చేయడం రాజకీయ కుట్రలో భాగ మేనని వైసీపీ నాయకులు ఆరోపించారు. ఈ మేరకు శిలాఫలకం ధ్వంసం అయిన సంఘటనపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేశారు. వైసీపీ ప్రభుత్వ హయంలో రైల్వే బ్రిడ్జి (ఆర్ఓబి) మంజూరు చేశారు. బ్రిడ్జికి సంబంధించిన నిర్మాణ పనుల శంకుస్థాపన అప్పటి ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి చేశారు. అయితే సదరు శిలాఫలకాన్ని రాజకీయ ఉద్దేశంతో ధ్వంసం చేయడం జరిగిందని, ఆ శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ పిడుగురాళ్ల పట్టణ, మండల వైసీపీ నాయకులు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

నరేంద్ర మోదీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి

విశాలాంధ్ర-మంగళగిరి: ప్రధాని నరేంద్ర మోదీ అవలం బిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య అన్నారు. గురువారం రాత్రి మంగళగిరి పట్టణంలోని టిడ్కో శాఖ మహాసభ జరిగింది. ఈ మహాసభకు బందా శ్రీను అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్ లు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోదీ అధికారం చేపట్టిన తర్వాత సామాన్య ప్రజలు నడ్డి విరిచే విధంగా నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుకున్నా యని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ సంపద మొత్తం పెట్టుబడిదారులకు దోచిపెడుతూ వారి సంపాదన పెంచుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనెల 5న విద్యుత్ స్మార్ట్ మీటర్ల వ్యతిరేకి౦చాలని కోరుతూ నిరసన కార్యక్రమంలో జరుగు తుందని తెలిపారు. ఈనెల 6న జరిగే సీపీఐ పట్టణ మహాసభను జయప్రదం చేయాలని, దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు.

నూతన కమిటీ ఎన్నిక : టిడ్కో శాఖ కార్యదర్శి నాదెండ్ల వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి బందా శ్రీనులతో పాటు ఐదుగురు ను కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో సిపిఐ నాలుగో వార్డు శాఖ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, చేబ్రోలు రంగా, శాఖ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

9న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

– ఏఐటీయూసీ నగర అధ్యక్షులు రావుల అంజిబాబు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : నరేంద్ర మోదీ కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని, నాలుగు కార్మిక కోడ్‌లను రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, 8 గంటల పనిదినం, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్, ఆశ, అంగన్‌వాడీ తదితర స్కీమ్ వర్కర్లను రెగ్యులైజేషన్ చేయాలని, పండిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, దేశానికి వెన్నుముక అయిన రైతు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ నగర అధ్యక్షులు రావుల అంజిబాబు పిలుపునిచ్చారు. స్థానిక ఐరన్ ముఠా కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా తీసుకొని వస్తున్న నరేంద్ర మోదీ బడా పారిశ్రామిక వేత్తలకు కోట్లాది రూపాయల రాయితీలు కల్పిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం వేతనాలు పెంపుదల చేయమని ఎన్డీఏ ప్రభుత్వంను అడిగితే మీన మేషాలు లెక్కించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తేయా సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు, రైతాంగం, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఐరన్ విభాగ నాయకులు మల్లెబోయిన పిచ్చయ్య, రత్నబాబు, శ్రీహరి, వెంకటేష్, శీను, కోటయ్య పాల్గొన్నారు.

యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ)క్లినికల్ ఇన్ఫెక్షన్ డిసీజెస్ సొసైటీ (సిఐడిఎస్) సంయుక్తంగా వైద్యులలో శాస్త్రీయ అవగాహనే లక్ష్యంగా యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్‌పై నిర్వహిస్తున్న వైద్య, విద్యా సదస్సు పోస్టర్‌ను విజయవాడలోని డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్యాన్ని ప్రమా దంలో పడేస్తున్న యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్‌పై రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించటం అభినందనీయమన్నారు. వైద్యులు అధిక సంఖ్యలో హాజరై యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ సమస్యను అధికమించడంలో కీలక పాత్ర పోషించాలని విజ్ఞప్తి చేశారు. పోస్టర్ ఆవిష్కరణలో పాల్గొన్న ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జి.నందకిషోర్ మాట్లాడుతూ యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్‌పై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ డి.శ్రీహరిరావు, డిఎంఈ డాక్టర్ నరసింహం, ఐఎంఏ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎం.సుభాష్ చంద్రబోస్, సంయుక్త కార్యదర్శి డాక్టర్ టి.సేవ కుమార్, ఏపీఎంసీ సభ్యులు డాక్టర్ కేశవరావు బాబు, ఐఎంఏ పూర్వ అధ్యక్షులు డాక్టర్ జేసీ నాయుడు, లలిత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ చైర్మన్, ప్రముఖ కార్డియాలజిస్ట్, డాక్టర్ పివి రాఘవ శర్మ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు గుంటూరు సిటీ, చౌత్రా సెంటర్, నూకావారి వీధి, డోరు నెం.20-1-30రు కాపురస్తులు కనుమర్లపూడి కాశీ విశ్వనాథం గారి కుమారుడు **కనుమర్లపూడి సత్యనారాయణ** (సెల్: 8096334444) గారి నంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది- నా క్లయింటు పేరిట రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మండలం, పెండ్యాల గ్రామ సర్వే నెం.336, 337ర్లు నందలి 200 చదరపు గజముల స్థలము కలదు. సదరాస్తి నా క్లయింటు పేరిటకు ది.11-07-2008న చలపతి ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.అమరేశ్వరరావు మరియు సి. విజయ భాస్కర్ గార్ల నుండి విక్రయ దస్తావేజు నెం.6261/2008రుగా మహేశ్వరం సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయంలో రిజిస్టరు కాబడినది. కాగా, పైన పేర్కొన్న ఒరిజినల్ దస్తావేజు నెం.6261/2008ను ఒక కవరులో పెట్టుకుని ది.23-06-2025న నా క్లయింటు తన ఇంటి వద్ద నుండి చౌత్రా సెంటర్‌కు జిరాక్సు నిమిత్తం వెళ్లుచుండగా పోయినది. సదరు దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల నా క్లయింటుకు అందజేసి తగిన పారితోషికము పొందగలరు. అలాగే సదరాస్తి విషయమై ఎవరికైనా అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న యెడల నాకు గానీ, నా క్లయింటుకు గానీ ఈ ప్రకటన ప్రచురితమైన తేదీ నుండి 15 రోజులలోగా తెలియజేయగలరు. అట్లుకాక సదరు దస్తావేజును దుర్వినియోగపరిచిన యెడల నా క్లయింటు తీసుకొను చట్టపరమైన చర్యలకు బాధ్యులగుదురు.

ఇట్లు: బెల్లంకొండ వెంకట రమణ, అడ్వకేట్, చిరునామా: నెహ్రూనగర్ 6వ లైను, గుంటూరు, సెల్: 75574 89189.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL
D.No.31-31-21, SRI SAI BABA STREET, DABAGARDENS, VISAKHAPATNAM.

O.A. No. 458 / 2025

Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the debt Recovery Tribunal (Procedure) Rules, 1993.

Between :
INDIAN BANK, MC Branch, Naaz Center, Guntur Rep.by its Chief Manager ...Applicant
AND
M/s. M/s. MittapalliAgro Exports,Rep.by it's partners & Guarantors & Others ...Defendants

To,
D-1:M/s. MittapalliAgro Exports, (Borrower) Registered Office:5-90-56, 5/3, Chandramouli Nagar, Guntur,Andhra Pradesh – 522007. Rep. by its Partners & Guarantors.
D-2: Mittapalli Ramesh Babu, S/o. Pandu Ranga Rao (Mg. Partner-cum- Guarantor- cum- Mortgagor),
D-3: Mittapalli Lakshmi Susmitha,D/o.Mittapalli Ramesh Babu(Partner cum Guarantor) Both 2 & 3 are R/o. Door No. 4-19-94/1/A, 6th Lane & 7th Lane, Vikas Nagar, Guntur, Andhra Pradesh-522006. Mobile No. 9848134212.
D-4: Potti Ravindra Babu,S/o.Parandhameswara Rao (Guarantor cum Mortgagor),R/o.126 Sri Sai Rams Dwarakamal Nilayam, Flat No. 103, Mothi Nagar, Balanagar, K.V.Rangareddy, Telangana - 500018, Mobile No.9885788566.

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts due to Banks and Financial Institutions Act.1993 against you for the recovery of some mentioned therein together with current and future interest and other reliefs. You are here by summoned to appear and file Written statement before this tribunal at **10.30am** or at such time immediately thereafter according to the convenience of Tribunal on **22-07-2025** to answer the claim. If you intend to file any documents, you may file the same with a list along with the written statement. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM

CHANGE OF SURNAME

I, **SAYYAD SAIDA** (old name) S/o. **Syed Subhani**, Resident of Door No: 22-12-166, Vura Krishnaiah Vari Veedhi, Near St Patric School, Lalapeta, Guntur, Guntur District - 522003, Andhra Pradesh. I have changed my surname as **SYED SAIDA** (New Name) S/o. **Syed Subhani**. Hereafter my surname is known as **SYED SAIDA** (New Name) S/o. **Syed Subhani**.

దస్తావేజు పోయినది

తూర్పు గోదావరిజిల్లా, రాజమండ్రి, వీరభద్రపురం, డోరు నెం.19-5-24రు, ప్రస్తుతం: గుంటూరు సిటీ, గోరంట్ల కాపురస్తులు **DAVU PRASADA RAO** గారి కుమారుడు **DAVU SURESH BABU** తెలియజేయునది- నా తల్లి కడియం రేవతి రాణి గారి పేరిటకు హయత్‌నగర్ సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో రిజిస్టరు కాబడిన విక్రయ దస్తావేజు నెం.13071/1986ను ఒక కవరులో పెట్టుకుని ది.25-06-2025న గోరంట్లలోని నా ఇంటి నుండి గోరంట్ల సెంటర్‌కు టూవీలర్‌పై జిరాక్సు నిమిత్తం వెళ్లుచుండగా మార్గమధ్యలో ఎక్కడో పడిపోయినది. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

ప్రాతఃస్మరణీయులు వంగవీటి మోహనరంగా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రాతఃస్మరణీయులు వంగవీటి మోహనరంగా అని ఎమ్మెల్యే గల్లా మాధవి, 18వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మల వెంకట రమణ అన్నారు. వంగవీటి మోహనరంగా జయంతి పురస్కరించుకుని స్థానిక ఆర్.అగ్రహారం ఎత్తురోడ్డు రంగా బొమ్మ సెంటర్ నందు ఉన్న మోహనరంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీడిత, తాడిత వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించిన ప్రజా నాయకులు వంగవీటి మోహనరంగా అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఉల్లిగోపాల్, జనసేన 18వ డివిజన్ అధ్యక్షులు శానం రమేష్, చల్లా బాబ్జి, పార్టీ నాయకులు యర్రగోపుల జయదీప్, దాసరి జయకృష్ణ, గుమ్మడి మధు, ఉగ్గిరాల రాజ, కన్నా శేషు, ముక్కం బాషా, జాగు నాగులు, పూసలు శ్రీను, అడపా బాబు, దళవాయి కిషోర్, యర్రబోతు వాసు, మెడికల్ వాసు, పసుపులేటి నరసింహారావు, దాసరి వెంకటేశ్వరరావు, ఇల్లా రఘు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయునికి సన్మానం

విశాలాంధ్ర-దాచేపల్లి : ఉపాధ్యాయుల బదిలీల్లో భాగంగా స్థానిక ఉన్నత పాఠశాలకు తాజాగా ప్రధానోపాధ్యాయునిగా నలబోతు సాంబయ్య వచ్చిన విషయం విదితమే. దాంతో ఈ పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు శుక్రవారం ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు ఆతుకూరి వెంకటరత్నం, షేక్ మస్తాన్ వలి, కోసూరి రవికుమార్, సాంబశివారెడ్డి ఉన్నారు.

సమ్మెను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-తాడికొండ : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, పంచాయితీలో పని చేస్తున్న కార్మికులకు నెలకు రూ.21 వేలు ఇవ్వాలని కోరుతూ ఈ నెల 9న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు ఎడ్లపల్లి గాంధీ రామ్మోహన్‌రావు, రైతు సంఘం నాయకులు చింతల భాస్కరరావు, పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు నూతక్కి వీరయ్య శుక్రవారం కోరారు. ఈ మేరకు పొన్నెకల్లు పంచాయతీ కార్యదర్శి షేక్ జానీ, మండల పరిషత్తు అధికారికి సమ్మె నోటీసులు అందజేశారు.

స్మార్ట్ మీటర్లు నిలుపుదల చేయాలి

విశాలాంధ్ర-పెదకూరపాడు: విద్యుత్ చార్జీలు, సర్‌చార్జీలు పెంపుపై శనివారం పెదకూరపాడు విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని మండల సిపిఐ కార్యదర్శి పటాన్ నాగుల మీరా తెలిపారు. సిపిఐ కార్యదర్శి నేలపాటి ఏసుబాబు మాట్లాడుతూ మండల పరిధిలోని విద్యుత్ వినియోగదారులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు కొమ్మలపాటి శరత్, బైరపటం రామకృష్ణ, నియోజవర్గ సిపిఐ కార్యదర్శి, మునుగోడు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

శివరామ చంద్రశేఖరరావు మృతి గుంటూరు జిల్లాకు తీరని లోటు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ మాజీ చైర్మన్, నరసరావుపేట మాజీ జెడ్పీటీసీ సభ్యుడు, నరసరావుపేట మండలం జొన్నలగడ్డ గ్రామ మాజీ సర్పంచ్ నల్లపాటి శివరామ చంద్రశేఖర రావు (78) (చంద్రం) అనారోగ్యంతో బాధ పడుతూ శుక్రవారం ఉదయం హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచారు. గ్రామాభివృద్ధి, సహకార రంగం, ప్రజా సేవలో తనదైన ముద్ర వేసి, ప్రజల మద్దతు, ఆదరణ పొందారు. సమాజంలో తన సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయని పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణం గుంటూరు జిల్లాకు తీరని లోటుగా పలువురు పేర్కొన్నారు. చంద్రశేఖరరావు మృతికి సీపీఐ రాష్ట్ర నాయకుడు వై.చెంచయ్య సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు.

పారిశుద్ధ్య పనులు పరిశీలన

విశాలాంధ్ర-తెనాలి : తెనాలి 12వ వార్డులో ప్రత్యేకంగా జరుగుతున్న పారిశుద్ధ్య పను లను మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక శుక్రవారం పరిశీలించారు. మురుగు కాలువల్లో వ్యర్థాలను తొలగింపజేసి పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరచాలని ఆదేశించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ యశోద, మున్సిపల్ అధికారులు, శాని టేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పెదకాకాని : పెదకాకాని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నేడు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ నాయకులు పిలుపునిచ్చారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లను బిగించటం నిలిపి వేయాలని, పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలను తగ్గిం చాలని, అదానీతో జరిగిన విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలనే డిమాండ్లతో సీపీఐ ఆధ్వర్యంలో శుక్రవారం కరపత్రాల పంపిణీ చేపట్టారు. సీపీఐ పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాదికాలంలో విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో రూ.15,485 కోట్ల భారం ప్రజలపై మోపిందన్నారు. అంతేకాకుండా గృహాలకు స్మార్ట్ మీటర్లను బిగించేందుకు కుట్ర పూరితంగా వ్యవహరి స్తుంద న్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలకు తిలోధకాలు ఇచ్చి, విద్యుత్ చార్జీల భారా లను మోపటం ప్రజలను దారుణంగా మోసం చేయడమేనన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ప్రతి పక్షంలో ఉండగా విద్యుత్ ఛార్జీల పెంపు దలను తీవ్రంగా వ్యతిరేకించారని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును అడ్డుకోవాలని, అవసర మైతే స్మార్ట్ మీటర్లను పగుల గొట్టాలని సూచించిన విషయాన్ని గుర్తుచేశారు. కానీ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రి అయిన ఏడాది కాలంలో నాలుగు సార్లు విద్యుత్ ఛార్జీల భారాలను వినియోగదారులపై మోపారన్నారు. ఈ నేపథ్యంలో పెదకాకాని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద జరిగే ధర్నాలో గ్రామ ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. జిల్లా మహిళా సమైక్య కార్యదర్శి రెంటాల కుమారి, సీపీఐ నాయకులు కేతినేని అగస్టీన్, దర్శి లింగారావు, రామిశెట్టి శ్రీనివాసరావు, బొట్టు శ్రీనివాస రావు, సిహెచ్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

పొన్నూరులో కరపత్రాల ఆవిష్కరణ

విశాలాంధ్ర-పొన్నూరు: సీపీఐ ఆధ్వర్యంలో ఈనెల 5న విద్యుత్ స్మార్ట్ మీటర్లను బిగించటం నిలిపి వేయా లని, పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలను తగ్గిం చాలని, అదానీతో జరిగిన విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలనే డిమాండ్లతో ఈనెల 5న సబ్‌స్టేషన్ వద్ద జరిగే ఆందోళనలను జయప్రదం చేయాలని శుక్రవారం సిపిఐ ఆధ్వర్యంలో పొన్నూరు ఐలాండ్ సెంటర్లో కరపత్రాల పంపిణీ చేపట్టారు. పొన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలోకూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలో విద్యుత్తు సర్దుబాటు చార్జీల పేరుతో రూ.15,485 కోట్ల భారం ప్రజలపై మోపిందన్నారు. పొన్నూరు నియోజక వర్గ సిపిఐ పార్టీ నాయకులు, అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కేతినేని అగస్టీన్, సిపిఐ పార్టీ నాయ కులు గౌస్,డి. శ్రీని వాస్, జంపని గోవింద రాజులు, కర్రి నాగరాజు, వెంకయ్య, చెరుకూరి వెంకటేష్, ఇల్లా రాంబాబు, కిషోర్ పాల్గొన్నారు.

ఘనంగా రోశయ్య జయంతి

విశాలాంధ్ర-తెనాలి : బోసురోడ్డులోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానం ప్రాంగణంలో కొణిజేటి శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థాన సత్రం కమిటి ఆధ్వర్యంలో రోశయ్య విగ్రహం వద్ద ఆయన 92వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. నూకల వెంకట వేణుగోపాలరావు మాట్లాడుతూ నిలువెత్తు తెలుగుదనం, రోశయ్య రాజకీయ ప్రస్థానమన్నారు. అచ్చ తెలుగు పంచెకట్టు, లాల్చీ, కండువాతో నిలువెత్తు తెలుగుదనానికి ప్రతీక రోశయ్యయని చెప్పారు. విద్యార్థి రాజకీయాల నుండి రాష్ట్ర స్థాయి వరకు ఎదిగిన ఆయన ఎమ్మెల్సీగా, పలుకీలక శాఖల్లో మంత్రిగా, సీఎంగా, గవర్నర్‌గా అనేక పదవులకు వన్నె తెచ్చారన్నారు. ఆరున్నర దశాబ్దాల రాజకీయ జీవితంలో అజాతశత్రువుగా పేరుగాంచారన్నారు. పట్టణ ఆర్యవైశ్య సంఘ నాయకులు, జిల్లా నాయకులు, రాష్ట్ర నాయకులు రోశయ్య విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

ముఖ్యమంత్రిపై ఫిర్యాదు

విశాలాంధ్ర-తాడేపల్లి: తాడేపల్లి పోలీస్ స్టేషన్లో ఏపీ సీఎం చంద్రబాబుపై శుక్రవారం వైసీపీ నేతలు ఫిర్యాదు చేశారు. ఇటీవల మృతి చెందిన వైసీపీ కార్యకర్త చెంగయ్య కేసులో ఆయనను కుక్కలా లాగి పక్కన పడేసారని సీఎం చేసిన వ్యాఖ్యలను వైసిపి ఎస్ సి సెల్ తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఫిర్యాదుల పేర్కొన్నారు. దళిత వర్గాలను అవమానపరచారని మండిపడ్డారు. ఆయన మాటలు కించపరిచే విధంగా ఉన్నాయంటూ ఫిర్యాదులో వివరించారు. కుల ప్రాతిపదికన తక్కువ చేసి మాట్లాడటాన్ని ఖండిస్తూ తెనాలికి చెందిన సురేంద్ర తాడేపల్లి పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తాడేపల్లి సిఐ వీరేంద్రబాబు ఫిర్యాదు స్వీకరించారు.

నేడు శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ హుండీలు లెక్కింపు

విశాలాంధ్ర-మంగళగిరి: మంగళగిరి పట్టణములో వేంచేసియున్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానమునకు సంబందించి ఎగువ, దిగువ సన్నిధులు, శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయం (ఘాట్ రోడ్) నందు భక్తులచే సమర్పించబడిన కానుకలు, మొక్కుబడుల హుండీలను ఈనెల 5న శనివారం ఉదయం 9 గంటలకు తెరచి లెక్కింపు నిర్వహించబడుతుందని సహాయ కమిషనర్, కార్యనిర్వాహణాధికారి కోగంటి సునీల్ కుమార్ తెలిపారు. ఆసక్తి గల వారు సదరు హుండీల లెక్కింపు నందు పాల్గొనవలసినదిగా ఆయన తెలియజేశారు.

మరణం లేని విప్లవ వీరుడు 'అల్లూరి'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అల్లూరి సీతారామరాజు మరణం లేని ఓ విప్లవ వీరుడని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. దేశానికి స్ఫూర్తి ప్రధాత, అడవి బిడ్డలకు ఆరాధ్యదైవమని పేర్కొన్నారు. శుక్రవారం నాజ్ సెంటర్‌లోని అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద జరిగిన జయంతి కార్యక్రమానికి అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో తెల్ల దొరలకు సింహ స్వప్నంగా నిలిచిన పోరాట యోధుల్లో అల్లూరి సీతారామరాజు ఒకరన్నారు. విద్యావేత్త ఇ.చంద్రయ్య, ఆర్‌వి సింగరయ్య, ఎన్.సదాశివం, రాఘవరావు, సుబ్బారావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వైద్యులుగా అనుభవం ఎందరికో ఆదర్శం..!

విశాలాంధ్ర - పిడుగురాళ్ల: వైద్యులుగా 40 ఏళ్ళుగా అందిస్తున్న సేవలు యువ డాక్టర్లకు ఎంతో ఆదర్శమని ఐఎంఏ రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి డా.మొటూరి సుభాష్ చంద్రబోస్ అన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిడుగురాళ్ల బ్రాంచ్ ఆధ్వర్యంలో సుదీర్ఘ కాలం వైద్యులుగా విశిష్ట సేవలు అందించిన వైద్యులకు అవార్డు, సన్మాన కార్యక్రమం నిర్వ హించారు. ఐఎంఎ పిడుగురాళ్ల బ్రాంచి అధ్యక్షులు డా.ధూళిపాళ్ళ భరత్ కుమార్ అధ్యక్షతన సీనియర్ వైద్యులకు అవార్డుల పంపిణీ సన్మానసభ కన్నుల పండుగలా సాగింది. పల్నాటి ప్రజలకు జీవిత కాలంగా అందిస్తున్న విశిష్ట వైద్య సేవలకు గాను సీనియర్ వైద్యులు డా॥ నాయుడు వసంతరావు, డా॥ సీసీ సుబ్బారావు, డా॥బాదం శివా రెడ్డి, డా॥కెవి సుబ్బారావు, డా॥ఆలా సాంబశివరావు లను "డాక్టర్ ఆఫ్ డిస్టింక్షన్ అవార్డు-2025కు ఎంపిక చేసి ఘనంగా సన్మానించారు. విజయవాడ వరదల సమయయంలో సీఎం సహాయ నిధికి ఐ.ఎం.ఏ రాష్ట్రశాఖ రూ.25లక్షల అందించిగా అందులో పిడుగురాళ్ల నుండి లక్ష రూపాయలు అందించడం విశేషమన్నారు. కార్యక్రమంలో పిడుగు రాళ్ల, గురజాల, దాచిపల్లి, కారంపూడి నుండి డాక్టర్లు కుటుంబ సమేతంగా హాజరవడం సంతోషకరమని డా ధూళిపాళ్ళ భరత్ కుమార్ తెలిపారు.

హర్యానా అసెంబ్లీ స్పీకర్‌ను కలిసిన నగర మేయర్ కోవెలమూడి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : హర్యానా రాష్ట్రం లోని గురుగ్రాం నగరంలో ఈ నెల 3, 4 తేదీల్లో జరిగిన 'నేషనల్ లెవెల్ కాన్ఫరెన్స్ ఆఫ్ చైర్‌పర్సన్స్ ఆఫ్ అర్బన్ లోకల్ బాడీస్' సమావేశానికి హాజరైన గుంటూరు నగరమేయర్ కోవెలమూడి రవీంద్ర హర్యానా రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ హర్విందర్ కళ్యాణ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థలలో రాజ్యాంగ ప్రజాస్వామ్యం, జాతి నిర్మాణంలో పట్టణ స్థానిక సంస్థల పాత్ర అనే అంశాలపై రెండు రోజుల పాటు వివిధ రాష్ట్రాల నుంచి హాజరైన మేయర్లు, డిప్యూటీ మేయర్లకు హర్యానా స్పీకర్ ఆధ్వర్యంలో అవగాహన కలిగించారని తెలిపారు.

విశ్రాంత న్యాయమూర్తి మృతి

విశాలాంధ్ర-దాచేపల్లి: నగర పంచాయతీ పరిధిలోని ఇరికేపల్లిలో విశ్రాంత న్యాయమూర్తి వేల్పుల చార్లెస్ రాజేంద్ర (79) గురువారం మృతి చెందారు. దాంతో టీటీడీ పాలకమండలి సభ్యుడు జంగా కృష్ణమూర్తి శుక్రవారం ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంత్యక్రియల్లో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఇళ్లకు సోలార్ కనెక్షన్లు ఇవ్వడమే లక్ష్యం : మంత్రి గొట్టిపాటి

విశాలాంధ్ర - పిడుగురాళ్ల : రాష్ట్రంలో 20 లక్షల గృహాలకు సోలార్ విద్యుత్తు కలెక్షన్స్ ఇవ్వాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నట్లు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్ర వారం రాత్రి మండలంలోని చెన్నాయి పాలెం గ్రామం వెళ్తూ పిడుగురాళ్లలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో సూర్యఘర్ పథకం కింద 10 వేల గృహాలకు సోలార్ విద్యుత్ కనెక్షన్ ఇచ్చేలా కార్యాచరణ సిద్ధం చేసామన్నారు నియోజక వర్గంలోని గ్రామాల్లో స్థానిక నాయకులు 10గృహాలకు సోలార్ కనెక్షన్లు పెట్టేలాగా పనిచేయాలన్నారు. ఎన్నికల సందర్భ ంగా ఇచ్చిన హామీలు అన్ని అమలు చేస్తున్నామన్నారు. దేశంలో ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా పింఛన్లకు రూ 34 వేల కోట్లు అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలా మోసం చేయకుండా ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం కింద ఒక రోజులోనే తల్లుల ఖాతాకు రూ.10 వేల కోట్లు జమ చేసినట్లు గుర్తుచేశారు. అలాగే రైతులకు త్వరలోనే అన్నదాత సుఖీభవ అమలు చేస్తామని, ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు పథకం అమలు చేయనున్నట్లు మంత్రి వివరించారు. సమావేశంలో మంత్రితోపాటు తెదేపా పలనాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్, ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు సభ్యులు జంగా కృష్ణమూర్తి, నాగార్జునసాగర్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పులుకూరి కాంతారావు, డా. ఉన్నం నాగమల్లేశ్వ రావు, మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ తురక వీరాస్వామి, వడ్డవల్లి సర్వేశ్వరరావు, సయ్యద్ అమీర్ అలీ, బాబావలి తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నిరసన తెలిపే హక్కుపై ఆంక్షలా...!

- తక్షణమే ఉపసంహరించుకోవాలి
- వామపక్ష పార్టీలు డిమాండ్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు జిల్లా పరిధిలో రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, సంస్థల నిరసనలపై ఆంక్షలు విధిస్తూ జిల్లా పోలీసు వారు చేసిన ప్రకటనను తక్షణమే ఉపసంహరించుకోవాలని సీపీఐ, సీపీఎం, సీపీఐ(ఎంఎల్), సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, సీపీఐ(ఎంఎల్) ప్రజాపోరు, సీపీఐ (ఎంఎల్) రెడ్‌స్టార్, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ తదితర వామపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. గుంటూరు బ్రాడీపేటలోని సీపీఎం జిల్లా కార్యాలయంలో శుక్ర వారం జరిగిన విలేకరుల సమావేశం లో సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్, సీపీఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా అధికార ప్రతి నిధి వి.నరసింహా రావు, సీపీఐ (ఎంఎల్) రెడ్‌స్టార్ రాష్ట్ర నాయకులు మన్నవ హరి ప్రసాద్, సీపీఐ(ఎంఎల్) ప్రజాపోరు నాయకులు రవి కుమార్ తదితరులు మాట్లాడుతూ జిల్లా పోలీసుల ప్రకటన ప్రకారం జిల్లాలో సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఊరేగి ంపులు, నిరసనలు, బంద్‌లు నిర్వహిం చుకునేవారు పోలీసుల నుంచి వారం రోజులు ముందుగా అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని, అనుమతి ఇచ్చిన తర్వాత కూడా పోలీసులు ఆ అనుమతిని రద్దు చేసే అధికారం ఉంటుందని చెప్పారు. సెక్షన్ 30 పోలీసు చట్టం ప్రకారం ఈ ఆంక్షలు విధిస్తున్నారని, ఇది గుంటూరు జిల్లాలో ఎల్లప్పుడూ అమలులో ఉంటుందని ప్రకటిం చారన్నారు. ఈ చట్టం బ్రిటీష్ వారి కాలంలో 1861లో అమలు లోకి తెబడిం దని, ఆనాడు బ్రిటీష్ ప్రభుత్వ నిరంకుశ విధానాలను ప్రజానీకం వ్యతిరేకించ కుండా ఉండేందుకు ఇలాంటి ఆంక్షలు విధించారని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు స్వతంత్ర్య భారత దేశ ప్రభుత్వాలు చేసిన అనేక చట్టాలను కూడా కాలం చెల్లిన చట్టాలు అనే పేరుతో వాటిని రద్దు చేసి కొత్త చట్టాలను తీసుకు వస్తున్నారని, అలాంటిది 165 ఏళ్ళ నాడు విదేశీ ప్రభుత్వం చేసిన చట్టాన్ని నేటికీ కొనసాగించడం సరైంది కాదన్నారు. జిల్లా పోలీసుల నిరంకుశ ప్రకటనను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ ప్రకటనను పోలీసులు ఉపసంహరించుకోవాలని, ప్రజల నిరసన తెలిపే ప్రజాస్వామిక హక్కును పరిరక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి హామీలను అమలు చేస్తాం..

- ఎత్తిపోతల పథకాల నిర్వహణపై చర్యలు
- నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మకాలు లేకుండా చర్యలు
- జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

విశాలాంధ్ర-గుంటూరుసిటీ: రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని రాష్ట్ర శాసనసభ చీఫ్ విప్ ఆంజనేయులు తెలిపారు. శుక్రవారం జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా అధ్యక్షతన జరిగింది. ముందుగా స్వాతం త్ర్య సమరయోధుడు, మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భ ంగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిం చారు. సమావేశంలో జలవనరుల శాఖ, వ్యవసాయం, అనుబంధ శాఖలు, వైద్యా రోగ్యశాఖ తదితర ఏజెండా అంశాలపై జరిగిన చర్చ సందర్భంగా రాష్ట్ర శాసనసభ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ పంటలకు సాగు నీరు అందించే ఎత్తిపోతల పథకాల నిర్వహణపై రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్ళి అవసర మైన చర్యలు తీసుకుంటామన్నారు. వ్యవ సాయ సీజన్ ప్రారంభమవుతున్నందున నకిలీ విత్తనాలు, నాణ్యత లేని ఎరువులు, పురుగు మందులు అమ్మకాలు లేకుండా వ్యవసాయ అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. నిబంధనలు ఉల్లం ఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవా న్నారు. బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం వలన భూములు కోల్పోతున్న ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మెరుగైన పునరావాస పథకం అందించి వారికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. నర్సరావుపేట పార్లమెంట్ సభ్యులు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ పథకాలతో అనుసంధానం చేసి నిధులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఎత్తిపోతల పథ కాలు సక్రమంగా నిర్వహణకు సంబం ధించి ఇరిగేషన్ స్టాండింగ్ కమిటీ సమా వేశంలో చర్చించి తీసుకోవాల్సిన చర్యల పై ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందిం చాలన్నారు. భూసార పరీక్షలు సక్రమంగా నిర్వహించేందుకు పీపీపీ విధానంలో మినీ భూసార పరీక్ష కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. భూసారా పరీక్ష కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాల న్నారు. పల్నాడు జిల్లా పరిధిలో 90 చెరువుల అధునీకరణకు ఆర్ఆర్ఆర్ స్కీం ద్వారా కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యం తో అధునీ కరణకు చర్యలు తీసుకుంటు న్నామన్నారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ మాట్లాడుతూ కౌలు రైతులం దరికీ బ్యాంకులు ద్వారా రుణాలు మంజూరుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నల్లబర్లి పొగాకు కొను గోలు అవరమైన చర్యలు తీసుకుంటు న్నామన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్డులు నిర్దేశించిన లక్ష్యాల మేరకు పంపిణీ జరిగేలా వైద్యారోగ్యశాఖ అధికారులు సమన్వయంతో చర్యలు తీసు కోవాలన్నారు. శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాదు మాట్లాడుతూ కౌలు రైతులందరికీ బ్యాంకులు పంట రుణాలు అందించాలన్నారు. శాసన మండలి సభ్యులు చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయులు కృషి ఫలితంగా వరికపూడిశెలకు అటవీ అను మతులు సైతం వచ్చాయని, ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. శాసనసభ సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ, దూళిపాళ్ళ నరేంద్ర, నక్కా ఆనందబాబు, బాష్యం ప్రవీణ్, జీడీ సీఎంఎస్ చైర్మన్ మక్కెన మల్లిఖార్జునరావు, డీసీఎంఎస్ ఛైర్మన్ వద్రాణం హరిబాబు, బాపట్ల డిఆర్ఓ గంగాధర్ గౌడ్, జిల్లా పరిషత్ సీఈఓ జ్యోతిబసు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

అల్లూరి ధైర్యం, త్యాగం, దేశభక్తి అందరికీ మార్గదర్శకం

నగర మేయర్ భాగ్యలక్ష్మి, కమిషనర్ ధ్యానచంద్ర

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : స్వాతంత్ర్య ఉద్యమంలో అల్లూరి సీతారామరాజు చూపిన తెగువ, ధైర్యం, త్యాగం, దేశభక్తి అందరికీ మార్గదర్శకమని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా స్థానిక నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో శుక్రవారం అల్లూరి జయంతిని ఘనంగా నిర్వహించి ఆయనకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ భాగ్యలక్ష్మి, కమిషనర్ ధ్యానచంద్ర తొలత అల్లూరి సీతారామ రాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వారు మాట్లాడుతూ అల్లూరి సీతా రామరాజు భారత స్వాతంత్ర్య పోరాటంలో తన ప్రాణాలను అర్పించి, దేశానికి అపూర్వమైన స్ఫూర్తినిచ్చిన మహానుభావుడ న్నారు. దేశభక్తి, ధైర్యసాహసాల పరాకాష్ఠగా నిలిచిన ఆయన జీవితం ప్రతి భారతీయుడికి మార్గదర్శకమని పేర్కొన్నారు. నేటి యువత ఆయన్ను స్ఫూర్తిగా తీసుకుని దేశసేవలో ముందుం డాలని, ప్రజలకు సేవ చేయడం ద్వారా నిజమైన దేశభక్తిని చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, పర్యవేక్షణ ఇంజినీర్ పి.సత్యనారాయణ, అకౌంట్ ఆఫీసర్ బి.సత్యనారాయణ మూర్తి ఇతర సిబ్బంది, పాల్గొని అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఆయన త్యాగాన్ని స్మరించుకున్నారు.

విప్లవయోధుడు అల్లూరి : కలెక్టర్ నాగలక్ష్మీ

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: దేశ స్వాంతత్రం కోసం, ఆదివాసీల హక్కుల కొరకు పోరాడిన గొప్ప విప్లవయోధుడు అల్లూరి సీతారామరాజు అని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ కొనియాడారు. గురువారం స్థానిక నాజ్ సెంటర్ వద్ద అల్లూరి సీతారామరాజు 128వ జయంతిని పురస్కరించుకొని కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ, గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు మహమ్మద్ నజీర్ అహ్మద్, నగర పాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు అల్లూరి సీతారామ రాజు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు. కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ అల్లూరి సీతారామరాజు గిరిజనుల హక్కుల కోసం, భారత స్వాతంత్ర్యం కోసం అనేక పోరాటాలు చేశారన్నారు. డిఆర్ఓ ఖాజావలి, స్టెఫ్ సిఇఓ చంద్ర ముని, జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారి పి. మురళి, జిల్లా టూరిజం అధికారి శ్రీరమ్య, గుంటూరు తూర్పు మండల తహశీ ల్దార్ సుభాని, కార్పొరేటర్లు, గిరిజన నాయకులు పాల్గొన్నారు.

నేడు జాతీయ లోక్ అదాలత్

విశాలాంధ్ర-గురజాల: ఏపీ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు శనివారం స్థానిక కోర్ట్ ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని మండల న్యాయ సేవాధికార సంస్థ (ఎఫ్‌సీ) చైర్మన్, 4వ అదనపు జిల్లా జడ్జి ఆర్. శరత్ బాబు పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో రాజీ పడదగిన సివిల్, క్రిమినల్ కేసులు, ప్రమాద కేసులు, బ్యాంక్ కేసులు, రెవెన్యూ కేసులు, కుటుంబ తగాదా కేసులు పరిష్కరిస్తార న్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విలువైన సమయాన్ని ఆదా చేసుకోవాలన్నారు.

పేద, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి 'వంగవీటి'

విశాలాంధ్ర-చిలకలూరి పేట: పేద, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహనరంగా అని జనసేన పార్టీ నాయకులు మండలనేని చరణ్‌తేజ అన్నారు. వంగవీటి మోహనరంగా జయంతి సందర్భంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. కేబీ రోడ్డులోని వంగవీటి విగ్రహానికి పూలమా లలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చరణ్‌తేజ మాట్లా డుతూ తుది శ్వాస వరకు, పేదల పక్షాన నిలబడి ఆఖరి రక్తపు బొట్టు వరకు పేదల అభ్యున్నతే ధ్యేయంగా జీవించిన మహానాయ కుడు వంగవీటి మోహన రంగా అని కొనియాడారు. పేదల కోసం, అణగారిన ప్రజల హక్కుల కోసం ఆయన నూరేళ్ల జీవితాన్ని అంకితం చేశారని వెల్లడించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజా రమేష్, ఉమ్మడి గుంటూరు జిల్లా జాయింట్ సెక్రెటరీ షేక్ సుభాని,చిలకలూరిపేట పట్టణ అధ్యక్షులు షేక్ మునీర్ హసన్, చిలకలూరిపేట మండల అధ్యక్షులు పఠాన్ ఖాదర్ బాషా, నాయకులు ఆముదాల.లీలా కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

దక్షిణ భారతదేశంలో టొయోటా సర్వీస్ క్యాంపెయిన్

విశాలాంధ్ర- గుంటూరు: సర్వీస్, టైర్లు, ఉపకరణాలు, మరిన్నింటిపై అద్భుతమైన ఆఫర్లతో టొయోటా తమ 'అద్భుతమైన టొయోటా సర్వీస్ క్యాంపెయిన్'ను తీసుకురావటం ద్వారా మరింత విలువను జోడిస్తోంది. దక్షిణ భారతదేశంలోని అధీకృత టొయోటా డీలర్‌షిప్‌లలో ప్రారంభమైన ఈ కార్యక్రమం, వర్షాలకు మీ వాహనాన్ని సిద్ధం చేయడం, ఇంటీరియర్‌లను రిఫ్రెష్ చేయడం, టైర్, బ్యాటరీ తనిఖీలతో సజావుగా ప్రయాణించేలా చూసుకోవడం ద్వారా మిమ్మల్ని ఈ వర్షాకాలంలో రోడ్డుపై సురక్షితంగా, సౌకర్యవంతంగా ప్రయాణించటానికి తోడ్పడుతుంది. టైర్, బ్యాటరీ పరీక్షతో 20-పాయింట్ల ఉచిత వాహన తనిఖీ, లేబర్ ఛార్జీలపై 10 శాతం వరకు తగ్గింపు, టి గ్లోస్ మాన్సూన్ కేర్ ప్యాకేజీపై 10 శాతం తగ్గింపు, ఇంటీరియర్ క్లీనింగ్, విండ్‌షీల్డ్ పాలిష్, హెడ్‌ల్యాంప్ పునరుద్ధరణ, వాసన తటస్థీకరణను ఈ క్యాంపెయిన్ కలిగి ఉంటుంది. వర్షాకాలంలో సరైన దృశ్యమానత, పరిశుభ్రత, సౌకర్యాన్ని నిర్ధారిస్తుంది, టైర్లు, బ్యాటరీలపై ఆకర్షణీయమైన ఆఫర్లు లభిస్తాయి. ఈ కార్యక్రమం దక్షిణ భారతదేశంలో ఈ నెలాఖరు వరకు కొనసాగుతుంది.

కాలిఫోర్నియా బాదంతో చర్మాన్ని పోషించుకోండి

విశాలాంధ్ర- విజయవాడ: ఈ సంవత్సరం, ప్రపంచ చర్మ ఆరోగ్య దినోత్సవం, "చర్మ ఆరోగ్యం లేకుండా ఆరోగ్యం లేదు" అనే నేపథ్యంతో నిర్వహించబడుతుంది. సంపూర్ణ ఆరోగ్యంలో చర్మం యొక్క ప్రాధాన్యతను ఇది నొక్కి చెబుతుంది. ఇప్పుడు బాహ్య చర్మ సంరక్షణ చర్యలకు మించి చర్మ ఆరోగ్యం ఉంది. ఇది లోపలి నుండి, మన రోజువారీ ఆహార ఎంపికలతో ప్రారంభమవుతుంది. చర్మానికి అనుకూలమైన ఆహారాలతో సహ విటమిన్ ఈ, ఆరోగ్యకరమైన కొవ్వులతో సమృద్ధిగా ఉన్న కాలిఫోర్నియా బాదం వంటి ఆహారాలు చర్మ ఆరోగ్యానికి మద్దతు ఇవ్వడంతో పాటుగా, ఉత్తమంగా కనిపించడానికి, అనుభూతి చెందడానికి సహాయపడతాయి. కాలిఫోర్నియా బాదం 15 ముఖ్యమైన పోషకాల యొక్క శక్తి కేంద్రం. వీటిలో చాలా వరకు చర్మ కాంతి, రంగును మెరుగుపరచడంలో సహాయపడతాయి.

ఒప్పో ఇండియా నుంచి రెనో14 సిరీస్

విశాలాంధ్ర-విజయవాడ: ఒప్పో ఇండియా రెనో14 సిరీస్‌ను ప్రారంభించింది. ప్రతి ఫీచర్‌లో పనితీరు, శక్తి, ఖచ్చితత్వాన్ని కోరుకునే వినియోగదారులకు పూర్తి స్మార్ట్‌ఫోన్ అనుభవాన్ని అందిస్తుంది. రెనో14, రెనో14 ప్రో, ఒప్పో వినియోగదారులు తమ జీవితాలను ఎలా సంగ్రహించాలో, సవరించాలో, పంచుకోవాలో మారుస్తుంది. ఈ స్మార్ట్‌ఫోన్‌లు లాస్‌లెస్ 3.5 ఎక్స్ ఆప్టికల్ జూమ్ ప్లస్ 120 ఎక్స్ వరకు డిజిటల్ జూమ్, అధునాతన ఏఐ ఎడిటింగ్ సాధనాలు, నీటి నిరోధక మన్నికను ప్రతి జీవనశైలికి అనుగుణంగా శక్తివంతమైన ఆల్-రౌండర్‌గా అనుసంధానిస్తాయి. వినియోగదారులు మొదటి అమ్మకాల కాలంలో రూ. 34,200 నుండి ప్రారంభమయ్యే రెనో14 సిరీస్‌ను నికర ప్రభావవంతమైన ధరగా పొందవచ్చు.

రోశయ్య జయంతి వేడుకలు

విశాలాంధ్ర-పెడన :వాసవి క్లబ్ కెసిజిఎఫ్ పొట్టి శ్రీరాములు పెడన తదితర స్వచ్ఛంద సేవ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 92వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్న),మామిడి వెంకట వర ప్రసాదరావు తదితరులు రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ సందర్భంగా డా. కొల్లూరి మాట్లాడుతూ రాజకీయాల్లో నిబద్ధత అత్యంత విలువలు కలిగిన ఏకైక నాయకుడు రోశయ్య అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో అనేక మంత్రి పదవులను ఎంతో సమర్థవంతంగా నిర్వహించారని డా. కొల్లూరి అన్నారు. నేటి రాజకీయ యువ నాయకులు రోశయ్య ఆశయాలు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా మిఠాయిలు పంచిపెట్టారు పట్టణ ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేడు జాతీయలోక్-అదాలత్.

విశాలాంధ్ర, కూచిపూడి: రాజీమార్గమే రాజమార్గం ధ్యేయంగా మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం మొవ్వ న్యాయస్థానంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల న్యాయ సేవాధికారసంస్థ చైర్మన్, న్యాయమూర్తి స్వర్ణలత వోల్గా మార్క్ శుక్రవారం సాయంత్రంఒకప్రకటనలో ప్రకటించారు. ఈసందర్భంగా న్యాయస్థాన పరిధిలోని కూచిపూడి (మొవ్వ), ఘంటసాల, చల్లపల్లి పోలీస్ స్టేషన్లో పరిధిలోని అన్ని రకాల సివిల్ మరియు క్రిమినల్ కేసులు, చెక్కు బౌన్స్ కేసులు న్యాయవాదులను సంప్రదించి వినియోగించుకోవాలని ఆమె సూచించారు.

భవిష్యత్తులో ఐటీఐ విద్యార్థులకు మెరుగైన ఉద్యోగావకాశాలు

- త్వరలో జిల్లాలో మరో ఐటీఐ కళాశాల ఏర్పాటు..
- ఎంపీ కేశినేని శివనాథ్

విశాలాంధ్ర-విజయవాడ: రాష్ట్ర వ్యాప్తంగా అవసరమైన జిల్లాల్లో ఐటీఐ కళాశాలలు ఏర్పాటు చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయని.. ఐటీఐ ఉద్యోగులు, సిబ్బంది సమర్థవంతమైన సేవలందించడం ద్వారా విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం అందించి భవిష్యత్తుకు భరోసా కల్పించాలని పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఐటీఐ ,డిఎల్‌టిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం శుక్రవారం నగరంలోని గురునానక్ కాలనీలో గల శుభలగ్న వేదిక ఫంక్షన్ హాల్ లో సంఘ అధ్యక్షులు పుట్టగుంట రమేష్ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కేశినేని చిన్ని మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 84 ఐటీఐ, డీఎల్‌టీసీలలో వేలాది మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారన్నారు. 700 మందికిపైగా అధ్యాపకులు, సిబ్బంది పనిచేస్తున్నారన్నారు. ఐటీఐ కళాశాలల్లో శిక్షణ పొందిన ప్రతి విద్యార్థి ఉద్యోగావకాశం పొందేలా నైపుణ్యం గల శిక్షణను అందించాల్సిన అవసరముందన్నారు. జిల్లాలో మరో ఐటీఐ కళాశాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ మాట్లాడుతూ విద్యారంగంలో ఐటీఐలకు ఓ ప్రత్యేక గుర్తింపు ఉందని వేలాది మంది విద్యార్థులకు సాంకేతిక, పారిశ్రామిక శిక్షణను అందించి వారి భవిష్యత్తుకు బాటలు వేయడం జరిగిందన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎన్‌జీవో అసోసియేషన్ అడుగులు ముందుకు వేస్తోందన్నారు. అనంతరం ఇటీవల జేఏసీ ఛైర్మన్‌గా ఎన్నికైన ఎ.విద్యాసాగర్, డిప్యూటీ సెక్రటరీ జనరల్‌గా ఎన్నికైన డీవీ రమణలను ఎంపీ కేశినేని చిన్ని ఘనంగా సత్కరించారు. ఎంప్లాయ్‌మెంట్ అండ్ ట్రైనింగ్ జాయింట్ డైరెక్టర్ జి.బాలసుబ్రహ్మణ్యం, ఏపీ గవర్నమెంట్ ఐటీఐ, డీఎల్‌టీసీ స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి.వెంకట రమేష్‌బాబు, ప్రధాన కార్యదర్శి కె.రత్నరాజు, కోశాధికారి కేఎస్ శ్రీనివాసరావు, ఎన్‌జీవో అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సభ్యులు డీఎస్ఎన్ రెడ్డి, వీవీ ప్రసాద్, పి.రమేష్, సిటీ అధ్యక్షులు సీవీఆర్ ప్రసాద్, రాష్ట్రంలోని వివిధ ఐటీఐ కళాశాలలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

బ్రహ్మేశ్వరరావుకు బెస్ట్ ఎన్ సి సి ఆఫీసర్ అవార్డు

విశాలాంధ్ర- విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ కొత్తపేటలోని ఎస్‌కెపివీవీ హిందూ హైస్కూల్‌లోని ఎన్‌సీసీ ప్రథమ ఆఫీసర్‌గా పనిచేస్తున్న బి.బ్రహ్మేశ్వరరావు యూనిట్ బెస్ట్ అసోసియేట్ ఎన్‌సీసీ ఆఫీసర్‌గా ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో అభినందన కార్యక్రమం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరంలో హిందూ హైస్కూల్ ఎన్‌సీసీ విద్యార్థులు నిర్వహించిన పలు సేవా కార్యక్రమాలు, డ్రిల్, సాంస్కృతిక రంగాల్లో సాధించిన ప్రగతికిగాను బెస్ట్ ఎన్‌సీసీ ఆఫీసర్ అవార్డుకు ఎంపికైనట్లు తెలియజేశారు. 8ఏ ఎయిర్ స్క్వాడ్రన్ ఎన్‌సీసీ కమాండింగ్ ఆఫీసర్ అజిత్ సింగ్ రాఠి అవార్డు ప్రకటించినట్లు తెలిపారు.ఈనెల 2వతేదీన వీఆర్ సిద్ధార్థ కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో ఎయిర్ కోమడోర్ నర్సింగ్ సైలాని చేతుల మీదుగా తమ పాఠశాల ఎన్‌సీసీ ఆఫీసర్ మెడల్ తీసుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఎస్‌కెపివీవీ హిందూ హైస్కూల్ కమిటీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి తొమ్మండ్రు శేషయ్య, గోపిశెట్టి మల్లయ్య, పాఠశాల కార్యదర్శి కేవీవీ మోహన్‌రావు, పాఠశాల సిబ్బంది బ్రహ్మేశ్వరరావుకు అభినందనలు తెలిపారు.

ఆశ కార్యకర్తల సమ్మెనోటీసు

విశాలాంధ్ర - చల్లపల్లి: కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 9వ తేదీన చేపట్టిన దేశవ్యాప్తి సమ్మెలో పాల్గొనేందుకు సహకరించాలని కోరుతూ పురిటిగడ్డ పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ కె. విజయరావుకు ఆశ కార్యకర్తలు శుక్రవారం సమ్మెనోటీసు అందించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా, యూనియన్ నాయకులు ప్రశాంతి, లలిత, సీతారావమ్మ, కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు. ఈ సం దర్భంగా కరీముల్లా మాట్లాడుతూ, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలనీ, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశాలుగా మార్చాలనీ, ఒప్పంద జీవోలు విడుదల చేయాలనీ, నియామకాలు నేరుగా ప్రభుత్వమే చేపట్టాలని డిమాండ్ చేశారు.

అన్నదాత సుఖీభవ రాకపోతే... ఫిర్యాదు చేయండి

విశాలాంధ్ర-పమిడిముక్కల: అన్నదాత సుఖీభవ పథకానికి అర్హత సాధించిన రైతులు వ్యవసాయాధికారి కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చునని లేక 155251 నెంబర్ కి ఫిర్యాదు చేయవచ్చునని వ్యవసాయ అధికారి ఎస్. గణేష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదరు పథకానికి అర్హత సాధించిన రైతులు గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి ఫిర్యాదు చేసి రైతు సేవా కేంద్రంలో అర్జీ ఇస్తే సిబ్బంది పోర్టల్ లో నమోదు చేస్తారని తెలిపారు. ఇప్పటికే అన్నదాత సుఖీభవ అర్హులు ఎంపిక పూర్తయిందని గణేష్ రెడ్డి తెలిపారు.

రోశయ్య సేవలు ఎనలేనివి: ఎమ్మెల్యే వెనిగండ్ల

విశాలాంధ్ర - గుడివాడ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఎనలేని కృషిచేసిన కొణిజేటి రోశయ్య లాంటివారిని ఆదర్శంగా తీసుకోవల సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. శుక్రవారం స్థానిక ఏలూరురోడ్డులోని గాంధీ బొమ్మ సెంటర్‌లో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్ అధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 92వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొని, గాంధీ బొమ్మకు, కొణిజేటి రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం తీసుకువచ్చేందుకు ప్రాణ త్యాగం చేసిన అల్లూరి సీతారామరాజు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఎనలేని కృషిచేసిన కొణిజేటి రోశయ్య లాంటివారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు కొత్త మురళీ, జవ్వాది గంగారాజు, సుబ్బారావు, బెజవాడ బాజేశ్వరరావు, బొగ్గవరపు తిరపతయ్య, తిరివీధుల సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

విశాలాంధ్ర, కూచిపూడి: మొవ్వ మండలంలోని కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర ఓరియంటల్ జిల్లా పరిషత్ హై స్కూల్ నుంచి ఈ విద్యా సంవత్సరం ప్రారంభంలోబదిలీ అయిన ఉపాధ్యాయులకు శుక్రవారం సాయంత్రం పాఠశాల ఆవరణలో సన్మానం,అలాగే వివిధ పాఠశాలల నుంచి బదిలీపై విచ్చేసిన ఉపాధ్యాయులకు స్వాగతం పలుకుతూ అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అమిరెడ్డి అనుపల్లవి భువనేశ్వరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులైన ఎస్ శ్రీనివాస్ నెహ్రూ (ఇంగ్లీష్), ఏ సురేష్ (సంస్కృతం), డి లక్ష్మీ కుమారి (సైన్స్), ఏ పద్మ (లెక్కలు), డి సుందరమ్మ (తెలుగు) లు కొనసాగించినవిద్యా సేవలను కొనియాడుతూ సత్కరించారు. అలాగే శ్రీకాకుళం జిల్లా పరిషత్ హై స్కూల్ నుంచి బదిలీపై విచ్చేసిన ప్రధానోపాధ్యాయురాలు ఏ. ఏ.పి. భువనేశ్వరిని ఉపాధ్యాయులందరూ శాలువాతో పూల దండలతో సత్కరించి అభినందించారు. పాఠశాలకు బదిలీపై విచ్చేసిన ఉపాధ్యాయులైన ఎన్ రామకృష్ణ (తెలుగు), డి శేషగిరి (పి ఈ టి), ఎల్ శ్రీనివాసరావు (ఎస్ జి టి), కే నిర్మల (ఎస్ జి టి), కే వసుంధర(ఎస్ జి టి), కే శ్రీనివాసరావు (సంస్కృతం) లను అభినందించి పాఠశాల విద్యాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.